# కాంగ్రెస్ గూటికి చేరనున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి..?

### -మాజీ ఎమ్మెల్యేతో పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి భేటి



హైద్రాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తదితరులు

**కొడంగల్, జూన్ 16ప్రభాతవార్త**

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే ఆర్.గురునాథ్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిసింది.ఈ మేరకు శుక్రవారం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హైద్రాబద్‌లోని ఆయన స్వగృహానికి వెళ్ళి మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డిని కలువడం ఆసక్తిని రేకెత్తిస్తుంది.ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యేను కలిసి పార్టీలో చేరాల్సిందిగా పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆహ్వానించినట్లు సమాచారం.కాగా ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే రాజకీయ భీష్మపితామహుడిగా పేరొందిన గురునాథ్‌రెడ్డి గత ఎన్నికల్లో పార్టీ అదిష్టానం ఆదేశాల మేరకు బీఆర్ఎస్ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేసి ఆయన గెలుపుకు కృషి చేశారు.అయితే అప్పట్లో ఎమ్మెల్సీ లేదా రాష్ట్ర స్థాయి కార్పోరేషన్ పదవిని ఇస్తామని అధిష్టానం హామీ ఇచ్చినా ఎనాడు గురునాథ్‌రెడ్డిని పట్టించుకోలేదు.పైగా ఉమ్మడి పాలమూరు జిల్లా డీసీసీబీ చెర్మేన్ పదవిని ఆశించిన గురునాథ్‌రెడ్డికి నిరాశే ఎదురైంది.అప్పటి నుంచి ఆయన బీఆర్ఎస్ పార్టీకి దూరంగానే ఉంటున్నాడు.ఈ క్రమంలో గతకొన్ని నెలల క్రితం కొడంగల్ పర్యటనకు వచ్చిన పీసీసీ అధ్యక్షులు అప్పట్లో మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డిని కలువడం ఇద్దరు రాజకీయాల గురించి చర్చించుకోవడం కాంగ్రెస్ పార్టీలో గురునాథ్‌రెడ్డి చేరుతాడనే వాదన వినిపించింది.తిరిగి ఇటీవలే కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం చెర్మేన్,మాజీ మంత్రి,వనపర్తి మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి కొడంగల్‌లో గురునాథ్‌రెడ్డిని కలువడం చర్చనీయాంశంగా మారింది.ఇరువురి మధ్య జరిగిన చర్చల్లో గురునాథ్‌రెడ్డి తన మనసులోని మాటను చిన్నారెడ్డికి వివరించడంతో ఎలాగైనా గురునాథ్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని అధికార టీఆర్ఎస్ పార్టీకి షాక్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పావులు కదిపినట్లు తెలుస్తుంది.అ క్రమంలో శుక్రవారం హైద్రాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే నివాసానికి వెళ్ళిన రేవంత్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి,మాజీ మంత్రి చిన్నారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ వేం నరేందర్‌రెడ్డి తదితరులు గురునాథ్‌రెడ్డితో భేటి కావడం కొడంగల్ నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.త్వరలోనే గురునాథ్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతాడనే ఊహాగానాలు ఊపందుకున్నాయి.

## నిరుద్యోగ యువతులకు దరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్,జూన్ 16,ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం జలాల్‌పూర్‌లోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో నిరుగ్యోగ యువతులకు ఉచిత శిక్షణకు దరఖాస్తులకు ఆహ్వానిస్తుంది. టైలరింగ్, ఎంబ్రాయిడరీ, జర్దోజీ, క్విల్ట్ బ్యాగ్ మేకింగ్ విభాగాలలోయువతులకు శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ పిఎస్ఎస్ఆర్ లక్ష్మీ ఓప్రకటనలో తెలిపారు. ఈశిక్షణ ఆరునెలలపాటు ఉంటుందని 8తరగతి పాసైన యువతులు అర్హులుగా తెలిపారు. చదువు మధ్యలో ఉన్నవారికి తీసుకోమని అభ్యర్థుల వయస్సు 18నుంచి 25ఏళ్ల మధ్యలో ఉండాలని ఆసక్తి గత వారు అర్హతల సర్టిఫికేట్ జిరాక్స్ సెట్, పాస్‌పోటోలు, అధార్ కార్డు, ఇన్‌కమ్ సర్టిఫికేట్‌తో 3.07.2023 (సోమవారం ) ఉదయం 10గంటలకు సంస్థ కార్యాలయంలో హాజరు కావాలని తెలిపారు. శిక్షణకు ఎంపికైన అభ్యర్థులకు ఉచిత హాస్టల్,భోజన వసతితో పాటు ఉద్యోగం కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## నేడు తెలంగాణ గిరిజన దినోత్సవం

### -ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 16, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ నిర్వహిస్తున్న రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగ 17న శనివారం తెలంగాణ గిరిజన దినోత్సవాన్ని ఘనంగ నిర్వహించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి తీసుకుంటున్న వివరాలను ప్రజలకు వివరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగ తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన విషయాన్ని, అభివృద్ధితో పాటు పది శాతం రిజర్వేషన్ల విషయాన్ని కూడ అధికారులు తెలియజేయాలన్నారు. మేడ్చల్ మండలం సైదోనిగడ్డ తండా గ్రామపంచాయతీ వద్ద గిరిజనోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి మల్లారెడ్డి పాల్గొనటం జరుగుతుందన్నారు. సాంప్రదాయ దుస్తుల్లో ఊరేగింపులో పాల్గొనాలని, గిరిజనోత్సవాన్ని ఘనంగ జరుపుకోవాలని, జిల్లా వ్యాప్తంగ ఉన్న అన్ని తండాల గ్రామపంచాయతీల వద్ద సంబరాలను,ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించారు. గిరిజన ఉత్సవాలలో ప్రజలను భాగస్వాములను చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

# ఘనంగా పట్టణ ప్రగతి సంబరాలు



పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో 50 లక్షల నిధులతో నిర్మించిన మల్టీపర్పస్ ఫంక్షన్‌హాలును శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభోత్సవం చేస్తున్న మంత్రి మల్లారెడ్డి.

**పోచారం మున్సిపల్...**

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 16, ప్రభాతవార్త:** పేద ప్రజలకు అందుబాటులోకి మల్టీపర్పస్ ఫంక్షన్ హాలు అందుబాటులోకి రావడం హర్షించదగ్గ విషయమని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో అన్నోజిగూడ లక్ష్మీనర్సింహ కాలనీలో దాదాపు 50 లక్షల రూపాయలతో నిర్మించిన ఫంక్షన్ హాలును శుక్రవారం మంత్రి మల్లారెడ్డి పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో సంక్షేమం, అభివృద్ధి రంగంలో దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో ఉందని అన్నారు. ప్రజలకు గతంలో ఇచ్చిన హామీ మేరకు ఫంక్షన్ హాలు నిర్మించి ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పట్టణ ప్రగతిలో ఉత్తమ సేవలను అందించిన సఫాయి కార్మికులకు మంత్రి ప్రశంస పత్రాలు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ. సురేశ్, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, మున్సిపల్ కౌన్సిలర్స్ చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, బెజ్జంకి హరిప్రసాద్‌రావు, జి. మహేశ్, నర్రీ ధనలక్ష్మి, నల్లవెల్లి లక్ష్మీ, బి. వెంకటేశ్ గౌడ్, మెట్టు బాల్‌రెడ్డి, అబ్బవతి సరిత, ఎస్. రవీందర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ. అక్రం అలీ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, నాయకులు నర్రీ కాశయ్య, బి. జగన్‌మోహన్ రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్, చిన్న నర్సింహులు గౌడ్ మున్సిపల్ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**ఆమనగల్లు మున్సిపాలిటీలో...**

**ఆమనగల్లు, జూన్16, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలు గ్రామాలలో అభివృద్ధి కాంతులు విరజిల్లుతున్నాయని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. ప్రత్యేకంగా పారిశుద్ధ్య కార్యక్రమాలకు ప్రాధాన్యతనివ్వడంతో నేడు పల్లెలు, పట్టణాలు అపరిశుభ్రత లేకుండా సుందరంగా మారాయని ఆయన కొనియాడారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఆమనగల్లు మున్సిపాలిటీ పట్టణ ప్రగతి దినోత్సవం నిర్వహించారు. పట్టణంలోని శ్రీలక్ష్మి గార్డెన్స్‌లో కమీషనర్ శ్యాంసుందర్ అధ్యక్షతన జరిగిన ప్రగతి దినోత్సవ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, తహశీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ ఫారూఖ్ హుస్సేన్, కౌన్సిలర్లు హాజరైనారు. ఈసంధర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం స్వల్ప కాలంలోనే దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. దశాబ్దాల కలలను సాకారం చేసుకుని స్వయం పాలనలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం సమానంగా ముందుకు తీసుకుపోతుందని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రంలో అనేక అంశాలు గర్వకారణంగా నిలుస్తున్నాయన్నారు. పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలతో గ్రామాలు శరవేగంగా అభివృద్ధి సాధిస్తున్నాయని జైపాల్‌యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో మహిళలు చూడచక్కని ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. అనంతరం పట్టణంలోని జాతీయ రహదారిపై ఉత్సవ ర్యాలీ నిర్వహించారు. పలు మహిళా సంఘాలకు రుణాలు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శెట్టమల్ల చెన్నకేశవులు, తల్లోజు విజయ్‌కృష్ణ, విక్రమ్ రెడ్డి, దుడ్డు కృష్ణయాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మహిళకు చెక్కు నమూనను అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

# తలకొండపల్లి రోడ్డు వెడల్పులో అధికారుల పక్షపాతం

### -పేదల ఇళ్లు కూల్చుతున్నారు... ఇతరులవి నిబంధనలంటున్నారు

**తలకొండపల్లి జూన్16,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల కేంద్రంలోని రోడ్డు వెడల్పు కార్యక్రమంలో రోజు రోజుకు నిమ్మకు నిరెత్తినట్లు పనులు జరుగుతున్నాయి.గత కొన్ని సంవత్సరాలుగా మండల కేంద్రంలోని రోడ్డు ఇరుకుగా ఉండటంతో అనేక ప్రమాదాలకు నిలయంగా మారింది.గత కొన్ని సంవత్సరాలుగా అన్ని పార్టీల నాయకులు రోడ్డు వెడల్పు చేయాలని ముక్తకంఠంతో వ్యవహకరించి ధర్నా,రాస్తారోకోలు సైతం నిర్వహించి ప్రభుత్వానికి అధికారులకు, నాయకులకు విన్నవించారు.ఆయిన ఫలితం లేకపోయింది.అందుకు ఇటీవల తలకొండపల్లి -ఆమనగల్లు రోడ్డు నాలుగు లైన్లు వెడల్పుగా నిర్మించేందుకు నిధులు మంజూరీ అయ్యాయి. దీంతో తలకొండపల్లి గ్రామస్తులు మరియు మండల ప్రజలు రోడ్డు విస్తరణకు నిదులు మంజూరీ కావడంతో వెడల్పు పనులు పూర్తి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రమాదాల జరగవని ఊపిరి పిల్చుకున్నారు.నూతన రోడ్డు వెడల్పుకు 37 కోట్లు రూపాయలు మంజూరీ అయిన టెండరు వర్క్ దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు మొదలు పెట్టారు.గత 2.3 నెలలుగా గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి రోడ్డు వెడల్పుకు అందరూ సహకరించాలని అధికారులు, నాయకులు సైతం ఏకగ్రీవ తీర్మానాలు చేశారు.మండల కేంద్రంలోని రోడ్డు విస్తర్ణకు మొత్తం 55 ఫీట్ల రోడ్డును వెడల్పు చేసేందుకు అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు.అయిన పనులు మాత్రం పూర్తికావటం లేదు. రోడ్డుకు ఇరువైపుల ఉన్న పేదవారి ఇండ్లు వెంటనే కూల్చేందుకు అధికారులు ఉత్తర్వులిచ్చారు.కాని ఇతరుల ఇండ్ల కూల్చి రోడ్డు విస్తర్ణం చేసేందుకు అధికారులు జంకుతున్నారు.రోడ్డుకు దగ్గరలో ఉన్న బడా నాయకుల ఇండ్లు కూల్చి రోడ్డు వెడల్పుకు సహకరించవలసి ఉన్నప్పటికి అధికారులు నిబంధనలంటూ మొండికేస్తున్నారు.దీంతో ఆర్‌అండ్‌బి అధికారులు చేసేది లేక పేదవారి ఇండ్లను కూల్చివేసి ఇతర పేరు మోసిన నాయకుల ఇండ్ల దగ్గరకు వెళ్లటం లేదని పలువురు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం పరుస్తున్నారు.తలకొండపల్లి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణం నుంచి ఉన్న ఇండ్లను మొత్తం కూల్చివేసి వెడల్పు రోడ్డు పూర్తి చేశారు.కాని ఆంధ్రబ్యాంక్ దాటక ఉన్న ఇండ్లను కూల్చితే రోడ్డు విస్తరణ పూర్తి అవుతుంది కాని ఆర్‌అండ్‌బి అధికారులు యూనియన్ బ్యాంక్ వరకు ఉన్న ఇండ్లను కూల్చివేసి రోడ్డు వెడల్పు చేశారు.బస్టాండ్ సమీపం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు రోడ్డు విస్తరణ జరిగితే రాకపోకలకు మరియు మండ ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది.కావున ఆర్‌అండ్‌బి ,ప్రజాప్రతినిధులు కాంట్రాక్టర్ చోరవ తీసుకుని ఇంకా రోడ్డుపైన గల ఇండ్ల యాజమానులకు తెలియజేసి రోడ్డు విస్తరణ పూర్తి చేయాలని పేదవారి ఇండ్లకు కూల్చిన విధంగానే మిగత నాయకుల ఇండ్లు నిబంధనల ప్రకారంగా అధికారులు,కాంట్రాక్టర్ తీసివేసి రోడ్డును పూర్తి చేయాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.ఇండ్లు లేక,స్థలం లేక,ఆదాయం లేక ఎన్నో ఇబ్బందులకు గురైన పేదల ఇండ్లను వెంటనే కూల్చివేసి పలుకుబడి గల వారి ఇండ్ల వద్దకు కాంట్రాక్టర్ వెళ్లటం లేదని పలువురు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు,కాంట్రాక్టర్ బాధ్యత తీసుకొని ఎలాగైన అందరీ ఇండ్లు కూల్చి రోడ్డు విస్తరణ పూర్తి చేయాలని తలకొండపల్లి గ్రామస్తులు,తెలియజేస్తున్నారు.



రోడ్డుకు ఇరువైపుల కూల్చిన ఇండ్లు



రోడ్డుపై ఇండ్లు ఉండడంతో పనులు ఆపిన కాంట్రాక్టర్ అధికారులు

### ప్రజాప్రతినిధులు,అధికారులు

# సమన్వయంతో పని చేయాలి

### - కలెక్టర్ నారాయణ రెడ్డి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

ప్రజాప్రతినిధులు ,అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా నుండి అంతర్జాతీయ ప్రమాణీకరణ సంస్థ (ఐఎస్ఓ 9001 :2015) వికారాబాద్ జిల్లా నుండి ఉత్తమ గ్రామాలను గుర్తించి అవార్డులను ప్రకటించింది. అవార్డులను కలెక్టర్ చేతుల మీదుగా ఆయా గ్రామాల సర్పంచులు,అధికారులకు అవార్డులను ప్రదాన చేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోని గ్రామాల సర్పంచ్‌లు,అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం మంచి శుబపరిణామన్నారు.భవిష్యత్తులో ఇదే ఒరవడితో కష్టపడి పనిచేసి ముందుకు సాగాలని ఆయన కోరారు.గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుసూనత మండల,జిల్లా రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయస్థాయిలో కూడా వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పేట్ మండలానికి చీమలదరి,నవాబ్ పేట్ మండలానికి చెందిన ఎల్లకొండ,వికారాబాద్ మండల పులమద్ది ,తాండూర్ మండలం కరణ్ కోట్ గ్రామాలు నాణ్యత నిర్వాహణలో జాతీయస్థాయి గుర్తింపు ఉంది అవార్డు రావడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు.జిల్లాలోని పీరంపల్లి ,ద్యాచారం, పులుమద్ది,గోధుమగూడ,గోట్టిముక్కుల,నారాయణపూర్,పెళ్లిమడుగు గ్రామాల్లో తయారుచేసిన శ్రీ అనంతపద్మనాభ వర్మీ కంపోస్ట్ ఎరువుల నమూనాల బ్యాగులను కలెక్టర్ సమక్షంలో ప్రదర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్లు సచిత్ గంగ్వార్, నారాయణ అమిత్,డిపిఓ తరుణ్ కుమార్,జానకి రెడ్డి,డిఆర్‌డిఓ కృష్ణన్,డిప్యూటీ సీఈఓ సుభాషీని,వికారాబాద్,తాండూరు డిఎల్పిఓలు అనిత,శంకర్ నాయక్,ఎంపిడివో సత్తయ్యలతో పాటు సంబంధిత గ్రామాల సర్పంచ్‌లు,కార్యదర్శులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ చలువతోనే ప్రగతి బాటలు

### -రోడ్డు విస్తరణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

### -పట్టణాలను తలపించే రీతిలో తీర్చిదిద్దేందుకు ప్రణాళిక

**నందిగామ జూన్16,ప్రభాతవార్త :**

బంగారు తెలంగాణే లక్ష్యంగా సిఎం కెసిఆర్ అభివృద్ధి-సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి ప్రగతికి బాటలు వేస్తున్నారని ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ స్పష్టం చేశారు.శుక్రవారం మండల కేంద్రమైన నందిగామలో సుమారు కోటిపై చిలుకు వ్యయంతో నిర్మిస్తున్న అంతర్గత రహదారి విస్తరణ పనులను సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి,జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ పలువురు రాజకీయ ప్రముఖులతో కలిసి శంకుస్థాపన చేశారు.నందిగామ మహాత్మగాంధీ విగ్రహం నుండి బైపాస్ 44వ జాతీయ రహదారి వరకు 33 ఫీట్లతో రోడ్డు నిర్మిస్తూనట్లు తెలిపారు.రహదారి మధ్యలో డివైడర్,మధ్య మధ్యలో విద్యుత్ దీపాల ఏర్పాటు ,రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటడం వంటి వాటితో విద్యుత్ దీపకాంతులతో జిగేల్‌మనేలా అదునీకరిస్తారన్నారు.ఈ రహదారితో నందిగామ గ్రామ రూపురేఖలు పూర్తిగా మారిపోతాయన్నారు.గ్రామీణులకు విలువలు పెంచే ఈ మహత్తరమైన ప్రాజెక్టుకు,రోడ్డు విస్తరణకు అందరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేక్కొండ కుమార్ గౌడ్,మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్,ఎఎంసి మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నేత తాంద్ర గోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు బి.శ్రీనివాస్ రెడ్డి,ఈశ్వర్,తప్పుడు కృష్ణ,జె.నవిన్ రెడ్డి,జి.చెన్నయ్య,నేరేళ్ల బాల్ రెడ్డి,అడ్వకేటు శ్రీనివాస్ రెడ్డి,సంజీవ,ఎర్రగారి రమేష్,పాల్మకుల పెంటయ్య,మాజీ ఉప సర్పంచ్ కృష్ణా గౌడ్,ఉమ్మెతాల స్వామి,ధర్మయ్య,తుప్పుడు కిష్టయ్య,దార సురేష్,రాంబాబు,డాక్టర్ రవి,నేహ్రూ బాబు,కోర్న రవి,ఎండి రియాజ్ శివ్వగల రమేష్,జాంగారి రాములు,కోర్న నర్సింలు,కాంట్రాక్టర్ భిక్షపతి, ఉన్నారు.



నందిగామలో బిటి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

## శతాబ్ది వేడుకల్లో భగ్గుమన్న బీఆర్ఎస్ విభేదాలు

### -కౌన్సిలర్లు, నాయకుల మధ్య తోపులాట..ఘర్షణ

**ఘట్‌కేసర్, జూన్ 16, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీలో నెలకొన్న విభేధాలు మరోసారి బహిర్గతమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఘట్‌కేసర్‌లో అధికారపార్టీ నేతలు రచ్చకెక్కారు. ఘట్‌కేసర్‌లోని నారాయణగార్డెన్స్‌లో శుక్రవారం పట్టణ ప్రగతి దినోత్సవం వేదికగా గులాబి నేతలు బాహాబాహికి దిగారు. మంత్రి మల్లారెడ్డి రావడానికి ముందుగానే ఇరువర్గాలు వాగ్వివాదానికి దిగి గొడవపడి తోసుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పావని భర్త ముల్లి జంగయ్యాయాదవ్, మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్ వర్గీయుల మధ్య గత కొంతకాలంగా విభేదాలు నెలకొన్నాయి. మున్సిపల్ కార్యాలయంలో గురువారం జంగయ్యాయాదవ్, కౌన్సిలర్ బండారి అంజనేయులుకు మధ్య గొడవ జరిగిన విషయం విధితమే. ఈనేపథ్యంలో ఇరువర్గాలకు చెందిన కార్యకర్తలు కార్యక్రమానికి రావడంతో గొడవ చేయడానికే వచ్చారంటూ జంగయ్యాయాదవ్ ఎస్ఐ అశోక్‌కు తెలియజేయగా ఆయన వారిని ప్రశ్నించారు. దీంతో బండారి శ్రీనివాస్‌గౌడ్ దూర్భాషలాడుతూ జంగయ్యాయాదవ్ వర్గీయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి ఘర్షణకు దారితీయగా కౌన్సిలర్ అంజనేయులు చొక్కా చినిగింది. పోలీసులు ఇరువర్గాలను నియంత్రించి పరిస్థితి విషమించకుండా అదుపులోకి తెచ్చారు. ఘట్‌కేసర్ సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ అశోక్‌లు సిబ్బందిని రప్పించి మంత్రి కార్యక్రమానికి బందోబస్తు ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్‌పార్టీలోని కౌన్సిలర్లు, నాయకులు రెండు గ్రూపులుగా ఏర్పడి కార్యక్రమాలను వేర్వేరుగా నిర్వహిస్తున్నారు. ఇరువర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే విధంగా పరిస్థితి నెలకొంది.



ఘట్‌కేసర్‌లో ఘర్షణ పడుతున్న బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు (చినిగిన చొక్కా చూపుతున్న కౌన్సిలర్ అంజనేయులు)

## పట్టణాల అభివృద్ధి సిఎం కెసిఆర్ చలువే : మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, జూన్ 16, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని పట్టణాలు, మున్సిపాలిటీలు అభివృద్ధి సీఎం కేసీఆర్ చలువేనని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దవాబ్ది ఉత్సవాల్లో భాగంగా మేడ్చల్ మున్సిపాలిటిలో శుక్రవారం పట్టణ ప్రగతి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివేకానంద విగ్రహం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి ముందుగా మున్సిపల్ కార్మికులను, సిబ్బందిని సన్మానించి ప్రసంసా పత్రాలను అందజేశారు, మహిళా సంఘ గ్రూపు సభ్యులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు పట్టణాల్లో ఎటు చూసిన సమస్యలతో కొట్టుమిట్లాడుతుండేవని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం చేపడుతున్న పనులతో స్వచ్ఛ పట్టనాలుగా మారాయని తెలిపారు. పచ్చని చెట్లు, విశాలమైన రోడ్ల ఏర్పాటు కావడంతో పాటు వైకుంఠదామాలు, నర్సరీలు, డంపింగ్‌యార్డులు ఏర్పడ్డాయని అన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన ప్రత్యేక కార్యచరణతో దేశంలోనె ఆదర్శ పట్టణాలు తెలంగాణలో అవతరించాయన్నారు. నియోజకవర్గంలోని మున్సిపాలిటీలకు అవార్డులు కూడ వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి, వైస్‌చైర్మన్ రమేష్, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు నందారెడ్డి, మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



మేడ్చల్ మున్సిపాలిటిలో కార్మికులను సన్మానిస్తున్న మంత్రి మల్లారెడ్డి

## నందిగామలో బీహరు ఆగంతకుల బీభత్సం

### -మారుణాయుధాలతో దాడి...బాలిక దుర్మణం

**నందిగామ జూన్16,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నందిగామలో గుర్తు తెలియని ఆగంతకుల దాడిలో ఓ బాలిక మృతి చెందగా మరో మహిళకు తీవ్ర గాయాలై చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుంది.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.... నందిగామ గ్రామానికి చెందిన మాదారం కృష్ణ కూతురు భాను ప్రియ (10) గురువారం రాత్రి నానమ్మ,పార్వతమ్మ,ఇంటికి వచ్చి ఆమెతో నిద్రించింది.ఆదే రోజు రాత్రి ఇరువురిపై దాడి చేసి ఇంట్లో ఉన్న అలమార ధ్వంసం చేశారని విచారం వ్యక్తం చేశారు.ఇదిలా ఉంటే గురువారం ఉదయం బీహరుకు చెందిన నల్గురు వ్యక్తులు కిరాయికి వచ్చినట్లు ఈ సంఘటనపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**మొయినాబాద్, జూన్ 16 ప్రభాతవార్త:** మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లికి చెందిన కావలి మల్లేష్ (27) తన ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మల్లేష్ భార్య శృతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మొయినాబాద్ ఎ.ఎస్ఐ శివరారెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మల్లేష్, శృతిలకు ఒక బాబు ఇప్పటికే ఉండగా, మళ్లీ ఆమె ఐదు నెలల గర్భవతిగా ఉంది. హాస్పిటల్‌కు వెళ్లి చూపించుకుని అటు నుంచి అటే తన పుట్టింటికి వెళ్లి వస్తానని భర్త మల్లేష్‌కు ఈ నెల 9వ తేదీన చెప్పి శృతి వెళ్లింది. మల్లేష్ ఈ నెల 15న సాయంత్రం 6.30కి భార్య శృతికి ఫోన్ చేసి ఆరోగ్యం బాగా ఉందా అని అడిగి, శృతి తండ్రితో కూడా మాట్లాడి ఫోన్ కట్ చేశాడు. ఆ తర్వాత రోజు 16వ తేదీ శుక్రవారం ఉదయం ఫోన్ చేయగా ఫోన్ ఎంతకీ తీయకపోవడంతో పక్కింటి వాళ్లకు ఫోన్ చేసి చెప్పగా వారు వెళ్లి చూసే సరికి ఫ్యాన్‌కు ఉరివేసుకుని చనిపోయి ఉన్నాడు. ఆ విషయం శృతికి చెప్పే సరికి హుటాహుటిన బయలుదేరి వచ్చి చూసి వెంటనే పోలీసులకు సమాచారం అందించింది. మల్లేష్ అతిగా మద్యం సేవిస్తూ మద్యానికి బానిసగా మారాడని, అతని మృతి పట్ల ఎవరిపైనా తనకు అనుమానం లేదని తెలిపింది. ఈ మేరకు భార్య శృతి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పట్టణాల్లో అండర్ డ్రైనేజీ అభివృద్ధికి చిహ్నాలుగా నిలుస్తున్నాయి



డ్రైనేజ్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**కొత్తూర్, జూన్ 16, ప్రభాతవార్త :** పట్టణాల్లో అంతర్గత అండర్ డ్రైనేజ్ అభివృద్ధికి చిహ్నాలుగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తెలిపారు. కొత్తూర్ మున్సిపాలిటీలోని పరిధిలోని తిమ్మాపూర్‌లో రెండవ వార్డు కౌన్సిలర్ చంద్రకళరాజేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో అండర్ డ్రైనేజ్ పనులను ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌తో కలిసి శుక్రవారం రూ.5లక్షల మున్సిపాలిటీ నిధులతో అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పట్టణంలోని అన్ని వార్డులో అండర్ డ్రైనేజ్ ప్రక్రియను వేగవంతం చేశామన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అండర్ డ్రైనేజ్ పనుల నిర్మాణాలకు అధిక ప్రాముఖ్యతనిస్తున్నారన్నారు. త్వరలోనే కొత్తూర్ మున్సిపాలిటీ రూపురేఖలు మారనున్నాయన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరేందర్, వైస్ చైర్మెన్ డోలి రవీందర్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఏనుగు జనార్దన్‌రెడ్డి, నరేందర్, బిక్షపతి తదితరులు ఉన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



మున్సిపాలిటిలోని 21 వ వార్డులో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమం

**మేడ్చల్, జూన్ 16, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మున్సిపల్ 21వ వార్డు కౌన్సిలర్ కృష్ణవేణి రవీందర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటిలోని 21వ వార్డులో శుక్రవారం కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు కంటి సమస్యలు లేకుండా చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, వార్డు అధ్యక్షుడు ప్రతాప్, నాయకులు పాండుగుప్త, కిరణ్, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆల్‌ఇండియా నీట్‌లో ర్యాంకు సాధించిన రాఘవిని సన్మానించిన జడ్పీటిసి



ఆల్ ఇండియా నీట్‌లో ర్యాంక్ సాధించిన రాఘవిని సన్మానిస్తున్న జడ్పీటిసి దశరథ్ నాయక్

**కడ్తాల్, జూన్ 16 ప్రభాతవార్త :** ఆల్ ఇండియా నీట్‌లో మంచిర్యాంక్ సాధించిన నేనావత్ రాఘవిని గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ శాలువా కప్పి సన్మానించారు. పోచమ్మగడ్డ తండాకు చెందిన నేనావత్ చిత్రబిక్య దంపతుల కూతురు రాఘవి ఇటీవల జరిగిన ఆలిండియా నీట్‌లో ర్యాంకు సాధించడంపై తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. కడ్తాల్ మండలం పోచమ్మగడ్డ తండా నుంచి ఆల్ ఇండియాలో ర్యాంకు సాధించడంపై జడ్పీటిసి హర్షం వ్యక్తం చేశారు. ముమ్ముందు ఇలాంటి ర్యాంకులు ఎన్నో సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి ప్రియారమేష్, సర్పంచ్ శ్రీను, జెడిఎన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రమేష్, కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

## పెట్రోల్‌పంపుల్లో మోసాలపై అవగాహన



ఘట్‌కేసర్‌లో ఇంధనంపై అవగాహన కల్పిస్తున్న తూనికలు, కొలతలశాఖ అధికారులు

**ఘట్‌కేసర్, జూన్ 16, ప్రభాతవార్త:** ఇంధనం పోయించుకునే సమయంలో వాహనదారులు మోసాలకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తూనికలు, కొలతలశాఖ జిల్లా అధికారి పల్నాటి సత్యనారాయణ పేర్కొన్నారు. ఘట్‌కేసర్ బైపాస్ రహదారి పక్కన ఉన్న మైసమ్మగుట్ట ఎంజీ హెచ్‌పీ పెట్రోల్‌బంకులో శుక్రవారం వినియోగదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఇంధనం విక్రయాల్లో జరుగుతున్న మోసాలపై ప్రజలను చైతన్య పరిచేందుకు ఇక్కడ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా పెట్రోల్‌బంకుల్లో జరిగే మోసాల వివరాలను తెలియజేయడంతో పాటు వాటి నుంచి ఏలా జాగ్రత్త వహించాలనే విషయాలపై అధికారులు వినియోగదారులకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో తూనికలు, కొలతల ఇన్‌స్పెక్టర్లు చిట్టి సాయన్న, పెట్రోల్‌బంకు డీలర్లు నవజీవన్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి, మట్టయ్య, సందీప్‌రెడ్డి, రాజావర్దన్‌రెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులను రక్షించడమే మా లక్ష్యం

**శామిర్‌పేట జూన్16, ప్రభాతవార్త :** తెలంగాణలో బాక్రీద్‌కి ముందే పశువుల హత్యలు అక్రమ రవాణా జోరుగా సాగుతున్నాయి. తెలంగాణ అనేది పశువుల మాఫీయా కేంద్రంగా మారింది. ఇక్కడ ఆవులు మరియు ఎద్దులను డబుల్ డెక్ కంటైనర్లలో అక్రమంగా నింపి వివిధ ప్రాంతాలలో కబేళాలకు తరలిచండం వాటిని అక్రమంగా నరికి విక్రయించడం మరియు ఎగుమతి చేయడం కూడా జరుగుతుంది. గౌ జ్ఞాన్ ఫౌండేసన్ ఎన్‌జీఓ మరియు గౌ రక్షా దళ్ వాలంటీర్లు ఈ అక్రమ రవాణాను అరికట్టడానికి అవిశ్రాంతంగా పని చేస్తున్నారు. గత మూడు నెలల్లోనే 1500 కంటే ఎక్కువ పశువులను రక్షించారు. మరియు దాదాపు 50 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయించామని హరీష్ తెలిపారు. పశువులను రక్షించడమే లక్ష్యంగా గోజ్ఞాన్ ఫౌండేషన్ ఎన్‌జిఓ గో రక్షా దళ్ వాలంటీర్లు పని చేస్తుందని వెల్లడించారు.

# ఘనంగా పట్టణ ప్రగతి కార్యక్రమం

### తూంకుంట మున్సిపాల్టీలో

**శామీర్‌పేట, జూన్ 16, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగ తూంకుంట మున్సిపాల్టీలో పట్టణ ప్రగతి దినోత్సవాన్ని , ఉత్సవాలను ఘనంగ నిర్వహించారు. శుక్రవారం ఉదయం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలో రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. పట్టణ ప్రగతి దినోత్సవాన్ని పురస్కరించుకుని తూంకుంట మున్సిపాల్టీ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పట్టణ ప్రగతిని పురస్కరించుకుని మున్సిపాల్టీ మహిళలకు, మహిళా సిబ్బందికి మొగుళ్ల వెంకట్‌రెడ్డి పంక్షన్‌హాల్‌లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఆ తరువాత ఆ పంక్షణ్‌హాల్ నుంచి తూంకుంట రాజీవ్‌రహదారి చౌరస్తా వరకు ప్రజాప్రతినిధులు, మహిళలు, సిబ్బంది, పలువురుతో జాతీయ జెండాలను పట్టి ర్యాలీ నిర్వహించారు. తూంకుంట చౌరస్తా వద్ద తెలంగాణ ఉత్సవాల సందర్భంగ మానవహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. పారిశుద్యంలో పరిశుభ్రతకు ఉత్తమ ప్రతిభను చాటిన మున్సిపల్ సిబ్బందిని చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు ఘనంగా సన్మానించి ప్రశంసపత్రాలను అందజేశారు. సంబంధిత అధికారులను, సూపర్‌వైజర్లను, సిబ్బందిని పలువురిని ఘనంగ సన్మానించి ప్రశంసపత్రాలను అవార్డులను అందజేశారు. ముగ్గులు వేసి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను చైర్మన్ అందజేశారు. తూంకుంట మున్సిపాల్టీలో చేపట్టిన పట్టణ ప్రగతి బ్రోచర్‌ను విడుదల చేసి అభివృద్ధి పనులను అధికారులు వివరించారు. ఈ సందర్భంగ తూంకుంట మున్సిపాల్టీ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత మున్సిపాల్టీల్లో ఘననీయమని అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయటం జరుగుతుందన్నారు. వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో పారిశుద్యం పనులకు ప్రాధాన్యత ఇస్తూ పరిశుభ్రతకు కృషి చేయటం జరుగుతుందని దీనిలో పారిశుద్య సిబ్బంది కృషి ప్రశంసనీయమని చైర్మన్ వారిని అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంట ఏదో రకంగ సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందిస్తూ ఉందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, ఆసరా ఫింఛన్లు, పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఆయన అన్నారు. మున్సిపాల్టీ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులకు, అధికారులకు, సిబ్బందికి, ప్రజలకు చైర్మన్ రాజేశ్వర్‌రావు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ పి.వాణివీరారెడ్డి, డిఇ సునిత, కౌన్సిలర్లు కె.సురేశ్, పి.నర్సింగ్‌రావుగౌడ్, టి.హరిబాబుగౌడ్, పి.పాండు, కె.నర్సింగ్‌రావు, ఇ.ఉమశ్రీనివాస్, కె.ఉమఅంజనేయులు, జి.లక్ష్మీకృష్ణారెడ్డి, యాదమ్మనర్సింగ్, పలువురు అధికారులు గణేశ్, సిబ్బంది, సూపర్‌వైజర్లు, మహిళలు, యువకులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నాగారం మున్సిపాలిటీలో...

**కీసర, జూన్16, ప్రభాతవార్త:** నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణ ప్రగతి దినోత్సవ సంబురాలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆర్‌పిలు, ప్రజలు, మున్సిపల్ సిబ్బందితో ర్యాలీ, నాగారం సెరినిటి విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. అనంతరం ఎంవైఆర్ ఫంక్షన్‌హల్‌లో తెలంగాణ ఆవిష్కరించినప్పటి నుండి 9 సంవత్సరాల పట్టణ ప్రగతి నివేదిక గురించి చైర్మన్ బ్రోచర్‌ని విడుదల చేశారు. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఉత్తమ సానిటేషన్ ఉద్యోగులకు, స్వయం సహాయక సంఘాలకు, వీధి వ్యాపారులకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాణిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు ఎలిజాల నాగేష్, గోక కళావతి, బుదవరం తురువెంగళ లక్ష్మీ, అన్నంరాజు లావణ్య శ్రీనివాస్, కౌకుట్ల అనంతరెడ్డి, గూడూరు సబిత అంజనేయులుగౌడ్, కౌకుట్ల మమత క్రిష్ణరెడ్డి, కొమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి, కొట్టె దివ్య దయాకర్, ర్యాల ప్రియాంక, రేణుక మోకు జగన్‌మోహన్‌రెడ్డి, బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, బుదనాపురం శ్రీనివాస్, పంగ హరిబాబు, సుర్వి శ్రీనివాస్‌గౌడ్, అన్నంరాజు సుమిత్ర, కో ఆప్షన్ మెంబర్లు అశోక్‌గౌడ్, స్వప్న, ఆదం షఫిక్, ఎండి రఫియా, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి పాల్గొన్నారు.

### గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో

**మేడ్చల్, జూన్ 16, ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో శుక్రవారం పట్టణ ప్రగతి దినోత్సవాన్ని మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ పాలకవర్గ సభ్యులను. వివిద విభాగాల్లో ప్రతిభ కనబర్చిన సిబ్బందిని సన్మానించారు. వివిద ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేసి. స్వయం సహాయక సంఘాల గ్రూపులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ అభివృద్ధి గురించి చైర్మన్ వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాములు, వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, జైపాల్‌రెడ్డి, బాల్‌రాజు, హేమంత్‌రెడ్డి, బాల్‌రాజ్, పెంటయ్య, వీణ, హంసరాణి, అంతోనమ్మ, రజిత, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, సంజీవగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



తూంకుంట మున్సిపాల్టీలో పట్టణ ప్రగతిని పురస్కరించుకుని పారిశుద్య సిబ్బందిని సన్మానించి ప్రశంసపత్రాలను అందజేసిన తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, పాల్గొన్న వైస్‌చైర్మన్ పి.వాణివీరారెడ్డి, పలువురు కౌన్సిలర్లు, డిఇ, అధికారులు, సిబ్బంది తదితరులు



నాగారం సెరినిటి విద్యార్థులు నిర్వహించిన మానవహారంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



గుండ్లపోచంపల్లి మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు సన్మానం

# సంక్షేమం, అభివృద్ధే.. బీఆర్ఎస్ లక్ష్యం



దమ్మాయిగూడ మున్సిపాలిటీలో జరిగిన పట్టణ ప్రగతి దినోత్సవంలో భాగంగా మహిళా గ్రూపులకు చెక్కును అందిస్తున్న మంత్రి మల్లారెడ్డి



ఘట్‌కేసర్ మున్సిపల్ అభివృద్ధి నివేదిక కరపత్రాలను విడుదల చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

### దమ్మాయిగూడ మున్సిపాలిటీలో...

**కీసర, జూన్16, ప్రభాతవార్త:** సంక్షేమం, అభివృద్దే బీఆర్ఎస్ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని భవానీ ఫంక్షన్‌హల్‌లో జరిగిన పట్టణ ప్రగతి దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో 3 కార్పొరేషన్‌లు, 7 మున్సిపాలిటీలు ఉన్నాయని ఇక్కడ చైర్మన్‌లు, మేయర్‌లు, కార్పొరేటర్‌లు, కౌన్సిలర్లు అభివృద్ధి విషయంలో ఒకరికొకరు పోటీపడుతున్నారని అన్నారు. 70 ఏండ్లలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు చేసింది ఏమి లేదన్నారు. గడిచిన 10 సంవత్సరాల్లో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించారని తెలిపారు. అన్ని రంగాల వారికి కల్పించామని చెప్పారు. వేసవి కాలంలో ఇంటింటికి త్రాగునీరు, సాగునీరు వచ్చిందంటే అది మన సీఎం కేసీఆర్ చలవేనన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు రూపాయలు 200 ఫించన్లు ఇస్తే మన బీఆర్ఎస్ ప్రభుత్వం రూపాయలు 2016 ఫించన్లు అందిస్తుందని తెలిపారు. పట్టణ ప్రగతిలో భాగంగా మున్సిపాలిటీని అన్ని రంగాల్లో కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. మహిళా గ్రూప్‌లకు 1 కోటి 53 లక్షల రూపాయల చెక్కును పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ కౌన్సిలర్లను, సిబ్బందిని, కార్మికులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, కమీషనర్ స్వామి, కౌన్సిలర్లు నాగాయపల్లి సుజాత శ్రీనివాస్, కొత్త హేమలత శ్రీనివాస్‌గౌడ్, కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్, మాదిరెడ్డి పావనిరెడ్డి, సంపనబోలు స్వప్న హరిగౌడ్, గురువెల్లి వెంకటరమణ, పాండాల అనురాధ యాదిగిరిగౌడ్, వసుపతి రమేష్‌గౌడ్, రామారం శ్రీహరిగౌడ్, కో ఆప్షన్ సభ్యులు వహిదాబేగం, వడియాల రజిని, షేక్ షాదుల్లా, పట్టణ ప్రధాన కార్యదర్శి సంపనబోలు హరిగౌడ్, నాయకులు మోర నరహరిరెడ్డి, మహ్మద్ ఖాజామియా, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ఘట్‌కేసర్‌లో..

**ఘట్‌కేసర్, జూన్ 16, ప్రభాతవార్త:** దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణా రాష్ట్రంలో పట్టణాలు అభివృద్ధిలో ముందుకు దూసుకువెళ్తున్నాయని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లోని నారాయణ గార్డెన్‌లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర శతాబ్ది ఉత్సవాలలోల భాగంగా పట్టణ ప్రగతి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పారిశుద్య కార్మికులు, సిబ్బందిని శాలువాలతో సన్మానించి దుస్తులు అందజేశారు. ఉత్తమ సిబ్బంది, కార్మికులను ఎంపిక చేసి వారిని ప్రశంసాపత్రాలను అందజేశారు. మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా చైర్‌పర్సన్ ముల్లి పావని యాదవ్, వైఎస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులను సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పావని యాదవ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో గత 9 ఏళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలియజేశారు. అనంతరం మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ గత 9 ఏళ్ల కాలంలో ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో అనేక పథకాలను అమలు చేస్తూ ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించిందన్నారు. రైతుబంధు, రైతుభీమా, ఆసరా పింఛన్లు, ఇంటింటికి గోదావరి జలాలు, గురుకులాలు, విదేశీ విద్యకు రూ.20 లక్షల స్కాలర్‌షిప్, వికలాంగులకు పింఛన్లు రూ.4,016లకు పెంపు వంటి కార్యక్రమాలను వివరించారు. గత పాలకులు ప్రజలకు ఏమి చేయలేదని మోసపూరిత ప్రకటనలు ప్రజలను మభ్య పెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో భూముల కబ్జాలు పెరిగాయని వారికి ఓటు అడిగే హక్కు లేదని తెలంగాణ ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. మళ్లి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అవుతారని మేడ్చల్‌లో తిరిగి తానే నిలబడి ఎమ్మెల్యేగా ఎన్నిక అవుతానని ఆయన పేర్కొన్నారు.

### .. అధికారిక కార్యక్రమంలో వేదికపై బీఆర్ఎస్ నేతలు..

పట్టణ ప్రగతి దినోత్సవం అధికారికంగా నిర్వహించినప్పటికి బీఆర్ఎస్‌పార్టీ నాయకులు వేదికపై కూర్చోవడం గమనార్హం. ప్రభుత్వ ఆదేశాల మేరకు లక్షల రుపాయలు ఖర్చు చేసి అధికారులు అధికారికంగా దినోత్సవం జరుపగా బీఆర్ఎస్‌పార్టీ నేతలు, చైర్‌పర్సన్ భర్త, కౌన్సిలర్ల భర్తలు మంత్రితో పాటు వేదికపై కుర్చొని పాల్గొనడం విమర్శలు తావిచ్చింది. అధికారులు మాత్రం ఏలాంటి అజమాయిషీ చేయకుండా మిన్నకుండిపోవడంతో బీఆర్ఎస్‌పార్టీ కార్యక్రమం లాగా మారిపోయింది. కాగా మంత్రి రాకముందు గొడవ జరుగగా కౌన్సిలర్లు బండారి అంజనేయులు, బేతాల నర్సింగ్‌రావులు పిలిచినా వేదికపై వెళ్ల కుండా నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వేమనరెడ్డి, మేనేజర్ అంజిరెడ్డి, కౌన్సిలర్లు రమాదేవి, సంగీత, అంజనేయులు, అనురాధ, నాగజ్యోతి, హేమలత, శశికళ, మల్లేశ్, పద్మారావు, జహంగీర్, నరేశ్‌యాదవ్, నర్సింగ్‌రావు, రవీందర్, కోఆప్షన్‌సభ్యురాలు పల్లె అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం గ్రామ పంచాయతీల రూపురేఖలు మార్చింది : ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

**పూడూరు, జూన్ 16 , ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల రూపురేఖలు మార్చిందని ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి అన్నారు. శక్రవారం పూడూరు మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపిపి పూడుగుర్తి మల్లేశం అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికోసం ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో త్రాగునీటి సమస్యను శాశ్వతంగా తీర్చింది కెసిఆర్ ప్రభుత్వమే అని కొనియాడారు. మండలంలో తారురోడ్ల పున:నిర్మాణానికి, నూతనంగా బాకాపూర్, చింతల్‌పల్లి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరి చేసినట్లు తెలిపారు. త్వరలో వాటి నిర్మాణపు పనులు పూర్తి అవుతుందని వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని పనులను బిఆర్ఎస్ ప్రభుత్వం 9 ఏళ్లలో చేసి చూపించిదన్నారు. అంగడి చిట్టంపల్లి, లాల్‌పహాడ్ ఆర్అండ్‌బి రోడ్డు కూడా త్వరలో పూర్తవుతుందని తెలిపారు. అంతకు ముందు గత నాల్గు సంవత్సరాలుగా గ్రామంలో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలని పలుమార్లు జరిగిన సర్వసభ్య సమావేశంలో సభదృష్టికి తెచ్చినా ఫలితంలేదని నిజాంపేట్ మేడిపల్లి సర్పంచ్ పెంటమ్మ ఆగ్రహం వ్యక్తంచేయగా, త్వరలో సమస్యను పరిష్కరిస్తామని ఏఈ సమాదానం ఇవ్వగా, తాను చనిపోయిన తరువాత పరిష్కరిస్తావా? అని నిలదీశారు. దీంతో ఎంపిపి మల్లేశం కల్పించుకొని నిజాంపేట్ మేడిపల్లి గ్రామానికి చెందిన సమస్యను త్వరలో పరిష్కరించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యాబోధనపట్ల విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తగు శ్రద్ధచూపాలని ఎంఈఓ హరిశ్చంద్ర సభదృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మహిపాల్‌రెడ్డి, సర్పంచుల సంఘం అద్యక్షుడు అనంతరెడ్డి, సర్పంచులు శ్రీధర్‌గుప్తా, ఆంజనేయులు, రవి, ఎంపిటిసిలు సురేందర్, రామక్రిష్ణారెడ్డి, యాదమ్మ, నాగమణి, సల్మాబేగం, ఎంపిడిఓ ఉమాదేవి. ఏఇ నర్సింలు, పలుశాఖల అధికారులు, పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.



పూడూరు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి, పక్కన ఎంపిపి మల్లేశం తదితరులు

## ఘనంగా అమ్మవారికి కుంకుమార్చన

**సైఫాబాద్, జూన్ 16 ప్రభాతవార్త:** లిబర్టి వద్దగల టిటిడి బాలాజీభవన్ లో శుక్రవారం ఉదయం కుంకుమార్చన కార్యక్రమం మహిళలచే ఘనంగా జరిగింది. టిటిడి, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆనేక మంది మహిళలు పాల్గొని శ్రీమహాలక్ష్మి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం తీర్ధప్రసాదాల విత రణ జరిగింది. ప్రతినెల మూడవ శుక్రవారం టిటిడి ఈ కుంకు మార్చన కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం పాఠకులకు, భక్తులకు విధితమే.

## రాజకీయాల్లో యువత పాత్ర కీలకం : మన్నె క్రిషాంక్

**కంటోన్మెంట్, జూన్ 16 ప్రభాతవార్త:** విద్యావంతులైన యువకులకు రాజకీయాల పరిజ్ఞానం ఎంతో కీలకమని, అందువల్ల ఆయా ప్రభుత్వాలు, రాజకీయ పార్టీల విధి విధానాలపై చర్చించుకోవడం మంచిదని మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె క్రిషాంక్ అన్నారు. శుక్రవారం 5వ వార్డులో ఏర్పాటు చేసిన కేఫ్ పాలిటిక్స్‌లో చర్చించారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాల పాలనలో ఉన్న లోసుగులను, చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు..

## నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందిస్తున్నాం

**నార్సింగి, జూన్ 16 ప్రభాతవార్త :** వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించేందుకు అహర్నిశలు కష్టపడుతున్నామని ఇబ్రహీంబాగ్ విద్యుత్ డివిజన్ డిఇ శివశంకర్ పేర్కొన్నారు. శుక్రవారం నార్సింగి విద్యుత్ సెక్షన్ పరిధిలోని వైఎస్సార్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన 100 కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను రాష్ట్ర ఫైనాన్స్ జాయింట్ సెక్రె టరీ రవి, సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సందీప్‌రెడ్డిలతో కలిసి డిఇ శివశంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత వేలాది కోట్ల రూపాయలు వచ్చించి విద్యుత్ సరఫరాను మెరుగు పరిచిందన్నారు. వినియోగదారులకు 24.గంటల నాణ్యమైన కరెంటును సరఫరా చేయిస్తుందన్నారు. విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నూతన సబ్‌స్టేషన్లు, ఫీడర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. విద్యుత్ వినియోగదారులంతా సకాంలో బిల్లులు చెల్లించి సంస్థ ఆదాయానికి తోడ్పాటును అందిస్తే మరింత మెరుగైన కరెంటు సరఫరా చేయడానికి వీలు పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంలో రాష్ట్ర స్థాయి అవార్డును అందుకున్న మూడుచింతలపల్లి సర్పంచ్ జామ్ రవి



మూడుచింతలపల్లి సర్పంచు జామ్ రవి పారిశుద్యంలో రాష్ట్ర స్థాయి అవార్డును రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిల చేతుల మీదుగా అందుకున్న దృశ్యం

**శామీర్‌పేట, జూన్ 16, ప్రభాతవార్త**

పారిశుద్యం అమలులో రాష్ట్ర స్థాయిలోనే మూడుచింతలపల్లి గ్రామపంచాయతీని ఎంపిక చేయటంతో ఆ గ్రామ సర్పంచు జామ్ రవి అవార్డును, ప్రశంసపత్రాన్ని అందుకున్నారు. సిఎం కెసిఆర్ దత్తత గ్రామంగ ఉన్న మూడుచింతలపల్లి గ్రామానికి పారిశుద్యం అమలులో రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక కావటంతో ఆ గ్రామ సర్పంచు జామ్ రవిని, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డిని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిలు, పలువురు ఉన్నతాధికారులు వారిని అభినందించారు. నగరంలోని రవీంద్రభారతిలో గురువారం సాయంత్రం రాష్ట్ర స్థాయిలో పల్లె ప్రగతి సందర్భంగ రాష్ట్ర స్థాయి ఉత్తమ గ్రామపంచాయతీలకు అవార్డులను వారు అందజేయటం జరిగింది. ఈ సందర్భంగ మూడుచింతలపల్లి గ్రామ సర్పంచు జామ్ రవి మాట్లాడుతూ మూడుచింతలపల్లి గ్రామపంచాయతీకి పారిశుద్యం అమలులో రాష్ట్ర స్థాయి అవార్డు రావటం సంతోషంగ ఉందని అన్నారు. మండల, గ్రామ ప్రజాప్రతినిధుల, అధికారుల, సిబ్బంది, గ్రామ ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు, గ్రామంలో పరిశుభ్రతకు పారిశుద్యం అమలుతో ఐఎస్ఒ సర్టిఫికెట్‌ను అందుకోవటం జరిగిందన్నారు. సిఎం కెసిఆర్ గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి పనులు చేపట్టటంతో పాటు గ్రామపంచాయతీ ద్వారా ప్రజలకు సౌకర్యాలు కల్పించటానికి చేయూత నివ్వటం సంతోషం అని అన్నారు. ఇటీవలనే జాతీయ స్థాయి ఉత్తమ గ్రామపంచాయతీగ అవార్డును కూడ అందుకోవటం జరిగిందని, గ్రామాభివృద్ధికి, గ్రామ ప్రజలకు సేవలు అందించటానికి తమ వంతుగ కృషి చేస్తున్నట్లు గ్రామ సర్పంచు జామ్ రవి పేర్కొన్నారు.

## ప్లాస్టిక్ టబ్బుల తయారీ కంపెనీలో అగ్నిప్రమాదం

### -మంటలార్పిన ఫైర్ సిబ్బంది..రూ.7 లక్షల నష్టం

**ఘట్‌కేసర్, జూన్ 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ బొక్కోనిగూడలోని ప్లాస్టిక్ కంపెనీలో శుక్రవారం సాయంత్రం అగ్నిప్రమాదం జరిగింది. ఎదులాబాద్ రోడ్డుకు సమీపంలోని పోచమ్మ దేవాలయం ఎదురుగా కూలర్లు, ప్లాస్టిక్ టబ్బులు తయారు చేసే ఎస్‌పీ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీలో ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని ప్రమాదం జరిగింది. వేసవి ఎండల వేడిమితో మంటలు కంపెనీ మొత్తానికి వ్యాపించి కూలర్లు, టబ్బులు కాలిపోయాయి. దీంతో స్థానికులు ఫైర్‌కు సమాచారం ఇవ్వగా చర్లపల్లి నుంచి అగ్నిమాపక వాహనం చేరుకొని సిబ్బంది మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. అప్పటికే డైయిలు, ప్లాస్టిక్ సామాగ్రీ అగ్నికి ఆహుతయ్యింది. దీంతో కంపెనీ యాజమాని జిల్లెల జంగారెడ్డి వచ్చి చూసి బోరున విలపించారు. దాదాపు 7 నుంచి 8 లక్షల రుపాయల నష్టం జరిగిందని అధికారులు తనకు న్యాయం చేయాలని బాధిత యాజమాని కోరారు. అగ్నిప్రమాదం విషయం రాత్రి వరకు ఘట్‌కేసర్ పోలీసులకు తెలయకపోవడం గమనార్హం. పోలీస్‌స్టేషన్ ముందు నుంచే ఫైర్ వాహనం ఘటనా స్థలానికి వెళ్లినప్పటికి తమకు ఏలాంటి సమాచారం లేదని పోలీసులు తెలిపారు.

### సమస్యల పరిష్కారానికి వార్డు కార్యాలయాలు అవసరం : లింగాని ప్రసన్న

**అడ్డగుట్ట, జూన్ 16 ప్రభాతవార్త:** అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతా ల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి వార్డు కార్యాలయంలో ఫిర్యాదు చేసి సమస్యలు పరిష్కరించుకోవచ్చని అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న తెలిపారు. తుకారాంగేట్‌లోని ఎంసి.హెచ్.క్వార్టర్ స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భం గా లింగాని మాట్లాడుతూ డివిజన్‌లోని ప్రజలు ఎదుర్కొంటున్న పౌర సమ స్యలు ఏమైనా ఉంటే వార్డు ఆఫీస్‌లో ఫిర్యాదు చేసుకోవాలని సూచించారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి వివిధ విభాగాలకు సంబం ధించిన అధికారులు ఈ వార్డులో ఉంటారన్నారు. ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ దశరత్, గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు పెండెం మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## గోల్నాక డివిజన్ వార్డు కార్యాలయం ప్రారంభం

**హైదరాబాద్, జూన్ 16 ప్రభాతవార్త:** పౌరసేవలను డివిజన్ ప్రజలకు మరింతగా చేరువ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం వార్డు కార్యాలయాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ చెప్పారు. డివిజన్‌లోని నెహ్రూనగర్‌లో వార్డు కార్యాలయాన్ని డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్ రజితతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వార్డు కార్యాలయం ద్వారా పరిష్కార మవుతాయన్నారు. వార్డు కార్యాలయంలో అన్ని ప్రభుత్వశాఖల అధికారులు, సిబ్బంది అందుబాటు ఉండి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించ పరిష్కరిస్తారని ఆమె చెప్పారు.

### వినియోగదారులు ఆదా చేసుకునేలా వీలు కల్పిస్తుంది

**శామిర్‌పేటజూన్16, ప్రభాతవార్త :** తమ పేమెంట్ గేట్ వే చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలకు రూ.8లక్షల వరకు ఆదా చేసుకునే వీలు కల్పిస్తోందని ఫోన్ పే ప్రకటించింది. చాలా వరకు పేమెంట్ గేట్ వేలు 2శాతంను ప్రామాణిక లావాదేవీ ఫీజుగా వసూలు చేస్తుండగా, ఫోన్ పే పేమెంట్ గేట్ వే మాత్రం కొత్త మర్చంట్లకు ఆన్ బోర్డింగ్‌ను ఉచితంగా కల్పించే ఒక ప్రత్యేక ఆఫర్ కలిగి ఉంది ఇందులో ఎలాంటి రహస్య ఛార్జీలు, సెటప్ ఫీజు లేదా వార్షిక నిర్వహణ ఫీజులు ఉండవని వెల్లడించింది.

# పండుగలా పట్టణ ప్రగతి దినోత్సవ సంబురాలు

## వెరీ గుడ్...చాలా బాగా తీర్చిదిద్దుతున్నారు

**-సర్పంచ్,జడ్పివైస్ చైర్మన్‌ను అభినందించిన ఎమ్మెల్యే**



నందిగామలో జడ్పివైస్ చైర్మన్,సర్పంచ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్

**నందిగామ జూన్16,ప్రభాతవార్త :**
ప్రగతిలో రాజీలేని రథసారథులని ,మండల కేంద్రం ఏర్పాటు మొదలుకొని నిధులు రాబట్టే వరకు పట్టువీడని విక్రమార్కులు ఒకరు నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి,కాగ మరోకరు జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్‌లు చరిత్ర పుటల్లో నిలిచేలా పనులు చేయడం అభినందనీయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ కితాబిచ్చారు.శుక్రవారం నందిగామ మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వచ్చిన ఆయన మండల కేంద్రం అభివృద్ధి పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు.ఇటివలనే పాత జాతీయ రహదారి ముఖద్వారం అంబేద్కర్ చౌక్ వద్ద రాకపోకల సౌకర్యార్థం ఇరువైపులా రహదారిని ఆధుకరించడం చాలా నచ్చిందన్నారు. ఇప్పుడు 44వ బైపాస్ రహదారి ముఖద్వారం నుండి మహాత్మ గాంధీ విగ్రహం వరకు రహదారి విస్తరణ పనులకు శ్రీకారం చుట్టడం శుభ సూచకమన్నారు.అభివృద్ధే లక్ష్యంగా కష్టపడి మనస్తత్వమున్న ప్రజాప్రతినిధులకు నిధులు ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు భరోసా ఇచ్చారు. అభివృద్ధి వైపు నందిగామ అడుగులు వేసేందుకు సహకారమందిస్తున్న వార్డు సభ్యులు,పాలకవర్గం మండల పరిషత్ పాలకవర్గాన్ని ,రాజకీయ ప్రముఖులను ,అధికారులను కార్యకర్తలను గ్రామస్థులను అభినందించారు.తమకు జన్మనిచ్చిన ప్రాంతానికి నిస్వార్థంగా సేవ చేయాలనే తపనతోనే తాము రాజకీయాల్లోకి వచ్చామని,షాద్‌నగర్ నియోజకవర్గంతో పాటు నందిగామను పట్టణాలకు దీటుగా తీర్చిదిద్దుతూ కొత్తందాలు తెచ్చేందుకు సహాయ సహకారాలందిస్తున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డిలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సృష్టించి ,మంత్రి కావాలని భగవంతుని వేడుకుంటున్నామని తెల్పి చెప్పారు.

## అంబరాన్నంటిన దశాబ్ది ఉత్సవాల సంబరాలు



దశాబ్ది వేడుకల్లో ర్యాలీతో వెళ్తున్న సర్పంచ్,వార్డు సభ్యులు,నాయకులు,తదితరులు

**నందిగామ జూన్16,ప్రభాతవార్త :** రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా చాకలిధని గుట్ట తండా గ్రామపంచాయతీ సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల సంబరాలు అంబర్నాంటాయి.వేడుకల సందర్భంగా హరితహారంలో నాటిన మొక్కలను నీళ్లుపోసి అభివృద్ధి పనుల,సమావేశమయ్యారు.తండాల్లో వార్డు సభ్యులు అధికారులు ,ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్ పిలుపునిచ్చారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి జూన్16,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ అన్నమ్మ గారి చిన్నమ మరియమ్మ మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేకర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 2వేల 500ల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎదుల రాజు,మచ్చేందర్,పోలే నర్సింహ,విజేందర్, ఆంజనేయులు,సృజన్,తదితరులు ఉన్నారు.

## గిరిజన తండాల అభివృద్ధి ధ్యేయం : జడ్పిటిసి వెంకటేష్



**తలకొండపల్లి జూన్16,ప్రభాతవార్త :**
గిరిజన తండాల అభివృద్ధి ధ్యేయమని జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు.శుక్రవారం తలకొండపల్లి మండల పరిధిలోని ఫుల్‌సింగ్ తండా గ్రామపంచాయతీలో సిసి రోడ్డు కోసం జిల్లా పరిషత్ నిధుల నుండి స్థానిక జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ 3 లక్షల రూపాయల ప్రొసిడింగ్‌ను సర్పంచ్ లలిత రాజుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్,జంగారెడ్డిపల్లి,హనుమాన్ టెంపుల్ వైస్ చైర్మన్ టి ఆంజనేయులు గౌడ్,నాయకులు కేతావత్ సాయి,శంకర్, గోపాల్,వినోద్,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## అల్లా దయ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పై ఎప్పుడు ఉండాలి

**- జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈటగణేష్**

**- ఆజాన్ విని ప్రసంగాన్ని ఆపిన జడ్పీ వైస్ చైర్మన్**

**షాద్‌నగర్, జూన్ 16, (ప్రభాతవార్త) :** దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం షాద్‌నగర్ మున్సిపల్ ఆధ్వర్యంలో మున్సిపాల్ కార్యాలయం వద్ద ఘనంగా పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పలువురు నాయకులు, అధికారులు తెలంగాణ అభివృద్ధిపై తమ ప్రసంగాలు చేశారు. అదేవిధంగా జిల్లా జడ్పీ వైస్ ఛైర్మన్ ఈటగణేష్ మాట్లాడే సమయంలో పక్కనే ఉన్న మసీద్‌లో నమాజ్ ప్రార్థనాలు సమయం ఆసన్నమవడంతో ఆజాన్ పిలుపు ప్రారంభమైంది. దీంతో ప్రసంగం చేస్తున్న ఈట గణేష్ ఒక్క సారిగా తన ప్రసాంగాన్ని ఆపివేసి ఆజాన్ అయిపోయిన తరువాత ప్రారంభించారు. ఈ విషయాన్ని గమనించి పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, ముస్లీం సోదరులు ఈట గణేష్ సమయస్పూర్తిని అభినందించారు. ఈ సందర్భంగా ఆ అల్లా దీవెను మన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పై ఎల్లాప్పుడు ఉండాలని ఆయన ఆకాంక్షించి తన ప్రసంగాన్ని ముగించారు. అనంతరం పలువురు ఈటగణేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, అదనపు కలెక్టర్ ప్రతీక్‌జైన్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కోఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్ రాజవరప్రసాద్, ఇంఛార్జీ ఆర్డీఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషన్ వెంకన్న, ఛైర్మన్ నరేందర్, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కార్మికులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఆజాన్ ను విని ప్రసంగాన్ని ఆపివేసిన జడ్పీ వైస్ ఛైర్మన్ ఈటగణేష్.



శంకర్‌పల్లి మున్సిపాలిటీలో జరిగిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



విద్యార్థులతో మానవహారం



శంషాబాద్‌లో పట్టణ ప్రగతి ర్యాలీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు అధికారులు

**శంకర్‌పల్లి మున్సిపాలిటీలో..**

**శంకర్‌పల్లి, జూన్ 16 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అభివృద్ధిలో నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని మని గార్డెన్స్‌లో పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా నగరాలు, పట్టణాలు కొత్త రూపు సంతరించుకున్నాయని అన్నారు. పట్టణ రూపురేఖలను మార్చి ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పును రావడమే లక్ష్యంగా చేపట్టిన పట్టణ ప్రగతి సత్ఫలితాలు ఇస్తోందని అన్నారు. పక్కాగా పారిశుద్ధ్య నిర్వహణ, ముళ్ల పొదల తొలగింపు, మున్సిపాలిటీల్లో నర్సరీలు, పార్కులు, డంపింగ్ యార్డులు, వైకుంఠ ధామాలు ఏర్పాటు, విద్యుత్ సమస్యల పరిష్కారం, బిటి, సిసి రోడ్ల ఏర్పాటు వంటి ఎన్నో పనులు పూర్తి చేసి మున్సిపాలిటీల రూపు రేఖలు పూర్తిగా మారిపోతున్నాయని తెలిపారు. పట్టణ ప్రగతి సందర్భంగా మున్సిపాలిటీలో పని చేస్తున్న పలువురు పారిశుద్ధ్య కార్మికులకు, ఇతర శాఖలసిబ్బందికి శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్, కమిషనర్ జ్ఞానేశ్వర్, ఎంపిపి గోవర్ధన్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు వాసుదేవ్ కన్నా, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కావలి గోపాల్, తహసీల్దార్ నయీముద్దీన్, ఎంపిడివో వెంకయ్య, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కొత్తూర్ మున్సిపాలిటీలో...**

**కొత్తూర్, జూన్ 16, ప్రభాతవార్త :** కొత్తూర్ మున్సిపాలిటీలో పట్టణ ప్రగతి దినోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి. కొత్తూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పట్టణ ప్రగతి దినోత్సవాన్ని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ జాతీయ జెండా ఎగురవేసి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు పీపీఈ కిట్లు, ప్రశంసా పత్రాలను అందజేశారు. అలాగే మహిళా స్వయం సహాయక గ్రూప్ సభ్యులకు రూ.కోటి20లక్షల చెక్కును అందజేశారు. దీంతో పాటు పట్టణ ప్రగతి నివేదికను విడుదల చేశారు. అనంతరం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ.... నూతనంగా ఏర్పాటు చేసిన కొత్తూర్ మున్సిపాలిటీ రూపురేఖలను మారుస్తామన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో షాద్‌నగర్ నియోజకవర్గంలోని షాద్‌నగర్, కొత్తూర్ మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. అనంతరం స్కూల్ విద్యార్థులతో మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్ కొత్తూర్ చౌరస్తాలో మానవహారం నిర్మింపజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై పదేండ్లు అయిన సందర్భంగా 10నిర్మాణంలో విద్యార్థులను కూర్చోబెట్టి చేసిన మానవహారం చూపరులను ఆకట్టుకుంది. అనంతరం ఏర్పాటు చేసిన స్టేజీపై వివిధ శాఖల అధికారులు వారి శాఖల అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్‌చైర్మెన్ ఈట గణేష్, మున్సిపల్ కమిషనర్ వీరేందర్, తహసీల్దార్ రాములు, ఎంపీడీవో శరత్‌చంద్రబాబు, ఎంఈవో కృష్ణారెడ్డి, వైస్ చైర్మెన్ డోలి రవీందర్, కౌన్సిలర్ చంద్రకళరాజేందర్‌గౌడ్, కోస్గి శ్రీనివాస్, కమ్మరి జయమ్మ, జనార్దన్‌చారి, ప్రసన్నలతయాదయ్య, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, మున్సిపాలిటీ బీసీసెల్ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, మహేష్, సిటీకేబుల్ వెంకటేష్, రవినాయక్, శ్రీనుచారి, జోగు బాల్‌రాజ్, కరోళ్ల లక్ష్మయ్య, నరేందర్, చిట్టిబాబు, రవి, మహిళా సంఘాలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఉన్నారు.

**శంషాబాద్ మున్సిపాలిటీలో..**

**శంషాబాద్ జూన్16,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెసిఆర్ పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ చేస్తున్న కృషి వల్లనే పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి శరవేగంగా జరుగుతున్నదని మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి స్పష్టం చేశారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఎయిర్‌పోర్టు కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.... భారత దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో కనివిని ఎరగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.కోట్లాది రూపాయలు వెచ్చించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం ఇంటింటికి మంచినీటి సరఫరా చేయడం జరుగుతుందని వివరించారు.పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేకంగా వాహనాలను సిబ్బందిని ఏర్పాటు చేసి పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని సుష్మమహేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుండి భారీ ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ,కమిషనర్ భోగేశ్వర్లు నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,కౌన్సిలర్లు మేకల వెంకటేష్ ముదిరాజ్,జహంగీర్ ఖాన్ రాణి గౌడ్,లావణ్య శ్రీనివాస్ గౌడ్,రేఖ గణేష్ గుపానత,సునీత దయానంద్,బద్రు నాయక్, లక్ష్మి శ్రీనివాస్ గౌడ్,అమృతా రెడ్డి,స్రవంతి శ్రీకాంత్ రెడ్డి,పుష్పలత, బుచ్చిరెడ్డి, భారతమ్మ,నర్సింలు,తోకల విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధికి కేంద్రం తోడ్పాటు

**- చేవెళ్ల నియోజకవర్గం బిజెపి నాయకుడు తులసిరామ్ విజయకుమార్**



శంకర్‌పల్లి మండలంలోని మోకిలా, మోకిలా తాండ గ్రామాల్లో 'గడప గడపకు బిజెపి..ఇంటింటికి విజయ్ అన్న' కార్యక్రమాన్ని నిర్వహించిన చేవెళ్ల నియోజకవర్గం బిజెపి నాయకుడు వర్రీ తులసిరామ్ విజయకుమార్

**శంకర్‌పల్లి, జూన్ 16 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో తోడ్పాటును అందిస్తోందని చేవెళ్ల బిజెపి నాయకుడు వర్రీ తులసిరామ్ విజయకుమార్ అన్నారు. శంకర్‌పల్లి మండలంలోని మోకిలా, మోకిలా తాండ గ్రామాల్లో 'గడప గడపకు బిజెపి..ఇంటింటికి విజయ్ అన్న' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు మోడీ ప్రభుత్వం 42 శాతం నిధులు పెంచిందని అన్నారు. మిషన్ భగీరథలో భాగంగా ఇంటింటికి నల్లా పథకానికి జెల్ జీవన్ మిషన్ కింద తెలంగాణకు 2018 నుంచి 2022 వరకు రూ.2500 కోట్లు ఇచ్చిందని అన్నారు. గత ఆరేళ్లలో ఆహార సబ్సిడీ కింద తెలంగాణకు రూ.26,766 కోట్లు విడుదల చేసిందని అన్నారు. జీఎస్టీ పరిహారం కింద రూ.2379 కోట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాలకు రూ.55,624 కోట్లు అందజేసిందని తెలిపారు.గత ఏడేళ్లలో కేంద్రం నుంచి పన్నుల వాటా, సంక్షేమ పథకాల అమలు, జాతీయ రహదారులకు, రైల్వే బడ్జెట్ ఇతర పథకాలు, కొత్త ప్రాజెక్టులకు సుమారు రూ.3.20 లక్షల కోట్లు రాష్ట్రానికి వచ్చాయని అన్నారు. ఇంకా అనేక రకాల ప్రాజెక్టులకు కేంద్రం భారీ ఎత్తున నిధులు కేటాయించిందని అన్నారు. అయితే కేంద్ర నిధులను వినియోగించుకోవడంలో కెసిఆర్ సర్కార్ విఫలమైందని అన్నారు. కేంద్రం రాష్ట్రానికి మంజూరు చేసిన నిధులు, పథకాలు, ప్రాజెక్టుల గురించి కరపత్రాలను రెండు గ్రామాల్లో ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాములుగౌడ్, జనరల్ సెక్రటరీ రాజేందర్ సింగ్, బిజెపి సీనియర్ నాయకుడు ప్రభాకర్‌రెడ్డి, రాజాచంద్ర, మహరాజ్ పేట్ బూత్ అధ్యక్షుడు కుషాల్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులు రేపటి భారత దేశ దిశను మార్చే పౌరులు : సతీష్ యాదవ్



**శంషాబాద్ జూన్16,ప్రభాతవార్త :**
నేటి విద్యార్థులే రేపటి భారత దేశ దశ దిశ మార్చే పౌరులు అవుతారని హమిదుల్లా నగర్ సర్పంచ్ వట్టెల సతీష్ యాదవ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం హమిదుల్లా నగర్ మండల పరిషత్ పాఠశాలలో జరిగిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవులపల్లి శ్రీనివాస్‌తో కలిసి సామూహిక అక్షరాభ్యాసాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రతి ఒక్కరికి విద్యను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని చిన్నారి బాలబాలికలను బడికి పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు.పిల్లలను పనిలో పెట్టుకోవడం పెట్టించడం నేరమవుతుందని బాల కార్మిక వ్యవస్థను రూపుమాపడానికి ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు.చిన్నారి బాలబాలికల హక్కులను హరించే అధికారం ఎవరికి లేదని తప్పకుండా పాఠశాలలకు పంపించి విద్యాబుద్ధలు నేర్పించి మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దేవులపల్లి శ్రీనివాస్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ గౌడ్,పంచాయతీ సభ్యుడు పరమేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి : కాంగ్రెస్



**తలకొండపల్లి జూన్16,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ....అకాల వర్షంతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాలు విక్రయించిన రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలని రైతులు తీవ్ర ఆందోళనకు లోనవుతున్నారని పేర్కొన్నారు.రైతులకు ఎకరాకు పదివేల రూపాయల పరిహారం ఇస్తామన్న హామీని ప్రభుత్వం విస్మరించి రైతులను నిలువునా మోసం చేసిందని బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్య వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు భగవాన్ రెడ్డి,మాజీ ఎంపిటీసిలు వెంకటయ్య,రాములు ,అసెంబ్లీ సోషల్ మిడియా ఇన్‌చార్జ్ అజీమ్ ,కిసాన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విష్ణు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు డేవిడ్ చంద్రారెడ్డి,శేఖర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ చెన్నకేశవులు,ఎస్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు రమేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకట్ సిఎం రాములు,రామ్ రెడ్డి,సుదర్శన్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవ చేసే వారిని అందరూ ప్రోత్సహించాలి : ప్రవీణ్ గౌడ్



రాజు గౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

**శంషాబాద్ జూన్16,ప్రభాతవార్త :**
నలుగురికి ఉపయోపడే విధంగా సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టే వారిని అందరూ ప్రోత్సహించాలని తొండుపల్లి మాజీ ఉప సర్పంచ్ పెద్దిరిపాటి ప్రవీణ్ గౌడ్ అన్నారు.వేసవికాలంలో వాహన చోదకులు ప్రయాణికులు ఎదుర్కొంటున్న నేటి సమస్యను గుర్తించి తొండుపల్లి గ్రామంలో దాదాపు రెండున్నర నెలల పాటు అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేసిన కొమ్ము గంటి రాజు గౌడును శుక్రవారం సన్మానించారు.ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...చలివేంద్రాలు వేసవికాలంలో ఏర్పాటు చేయడం సహజమేనని రాజు గౌడ్ మాత్రం వేసవికాలం మొదలైనప్పటి నుండి నిరాటంకంగా అంబలి కేంద్రాన్ని నిర్వహించి ప్రతిరోజు వేలాదిమందికి అంబలి తాపిన ఘనత దక్కించుకున్నారని తెలిపారు.సమాజానికి ఉపయోపడే ఇలాంటి కార్యక్రమాలను చేపట్టే వారిని ప్రతి ఒక్కరూ అభినందించాలని వారిని చూసి మరింత మంది ముందుకు వచ్చే విధంగా ప్రోత్సహించాలని ప్రవీణ్ గౌడ్ సూచించారు.ఈ కార్యక్రమంలో పేదిరపాటి సుధాకర్ గౌడ్, కమ్మేట శేఖర్ గౌడ్,పారేపల్లి ప్రసాద్ గౌడ్,పాతంగి శ్రీనివాస్ గౌడ్,అశోక్ గౌడ్,మండడి సురేందర్ గౌడ్,కొండ కుమార్ గౌడ్,కరుణాకర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్,వెంకటేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న బీజేపీ నాయకులు అందెబాబయ్య.

**షాద్‌నగర్, జూన్ 16, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ పట్టణంలోని 22వ వార్డులో కౌన్సిలర్ నడికూడ సరిత యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయానికి శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెబాబయ్య రూ.1లక్ష 116 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా అందెబాబయ్యను ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అందెబాబయ్య మాట్లాడుతూ... దేవాలయ నిర్మాణం చేపట్టడం చాలా గొప్ప విషయమని ఇలాంటి దైవ కార్యానికి తన వంతు సహాయంగా విరాళం అందించడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. అదేవిధంగా దేవాలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నడికూడ సరితాయాదగిరియాదవ్, అనమోని నర్సింహులుయాదవ్, విప్పరి నరేష్, బెస్త శ్రావణ్‌కుమార్, కుమ్మరి బాల్‌రాజ్, క్యామ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను నాణ్యతతో చేయాలి

**కీసర,జూన్16,ప్రభాతవార్త:** సీసీ రోడ్డు పనులు నాణ్యతతో చేయాలని సర్పంచ్ తుంగ ధర్మేందర్ అన్నారు.శుక్రవారం గ్రామంలోని గ్రామ పంచాయతీ నిధులు 10 లక్షలతో 9,10,11 వార్డులలో సీసీ రోడ్డు పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని అన్నారు.గ్రామాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని అన్నారు. మంత్రి మల్లారెడ్డి సహకారంతో గ్రామానికి నిధులు అత్యధికంగా నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జిల్లాల తిరుమల్‌రెడ్డి పాల్గొన్నారు.



చీర్యాలలో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ తుంగ ధర్మేందర్

## సిఎం కెసిఆర్,మంత్రి కెటిఆర్ కృషితో మున్సిపాలిటీల అభివృద్ధి

**-పట్టణ ప్రగతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**



మహిళా సంఘాలకు రుణాల చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే

**కొడంగల్,జూన్ 16ప్రభాతవార్త**
సీఎం కేసీఆర్,మంత్రి కేటీఆర్ కృషితో మున్సిపాలిటీల్లో భావితరాలకు ఉపయోగపడే అభివృద్ధి,సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.తెలంగాణా అవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కొడంగల్‌లో పట్టణ ప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.స్థాని మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు అన్ని శాఖల అధికారులు,అంగన్‌వాడీ,ఆశా కార్యకర్తలు,మున్సిపల్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ముందు నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి మాట్లాడుతు కొడంగల్ మున్సిపాలిటీ అభివృద్ధి,సీఎం కేసీఆర్,మంత్రి కేటీఆర్‌ల సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు.మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు మంజూరీ చేయించి సీసీ రోడ్లు,డ్రేనేజీలు,వైకుంఠధామం,పట్టణ ప్రకృతి వనం, నూతన గ్రంధాలయ భవన నిర్మాణం,కూరగాయల మార్కెట్ షెడ్డు,మహిళలకు ప్రత్యేక మరుగుదొడ్లు,ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.అంతకుముందు మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతు కొడంగల్ మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.అనంతరం మహిళలకు రుణాల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.అలాగే మున్సిపల్ సిబ్బందితో పాటు మున్సిపల్ కార్మికులను ఎమ్మెల్యే సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు.కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ కృష్ణన్,ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి,మున్సిపల్ వైస్‌చెర్మేన్ ఉషారాజేందర్,మున్సిపల్ కౌన్సిలర్‌లు మధుసుదన్‌యాదవ్, వెంకట్‌రెడ్డి, రమేష్,రహేత్‌బేగం,అంజద్‌ఖాన్,మాజీ సర్పంచ్ రమేష్‌బాబు,మున్సిపల్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేడిగడ్డలో కాంగ్రెస్ యూత్ జోడో యాత్ర

**ఆమనగల్లు, జూన్16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మేడిగడ్డ తండాలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం యూత్ జోడో, బూత్ జోడో కార్యక్రమం నిర్వహించింది. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాహుల్ హాజరైనారు. ఈసంధర్బంగా తండాలో యువతను కలుసుకుని కాంగ్రెస్ పార్టీ విధానాలు, సిద్దాంతాలు, ఆశయాలను వివరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై యువతను చైతన్య పరిచేందుకు పలు అంశాలను వివరించారు. రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీల గురించి వివరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కృష్ణనాయక్, పట్టణ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు ఫరీద్, మహేశ్, రమేశ్ తదితరులు ఉన్నారు.



యువతకు వివరిస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

## కార్యకర్తలకు కాంగ్రెస్ అండగా ఉంటుంది

**-మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్**



చెక్కును అందజేస్తున్న మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్

**ధారుర్ జూన్16,ప్రభాతవార్త :**
కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.ఇటీవల ప్రమాద వశాత్తు మరణించిన బంగ్లా పాపయ్య గౌడ్ గతంలో పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన కాంగ్రెస్ సభ్యత్వం తీసు కోవడంతో ప్రమాద భీమా కల్పించడంతో వారి సతీమణి బంగ్లా విజయలక్ష్మికి శుక్రవారం రెండు లక్షల చెక్కును మాజీ మంత్రి ప్రసాద్ కుమార్,పిసిసి ప్రదాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ భాస్కర్ రెడ్డి,మాజీ జడ్పిటిసి రాములు, సీనియర్ నాయకులు బాబా ఖాన్ మల్లారెడ్డి,బుజ్జయ్య గౌడ్, బోయిన అంజయ్య,అశోక్ ముదిరాజ్,ఉప సర్పంచ్ ఎల్ రాజే శ్వర్,కిరణ్ కుమార్,అవినాష్ రెడ్డి,నెల్లి అశోక్,ముజాఫర్, లక్ష్మ య్య,తదితరులు పాల్గొన్నారు.

### ప్రైవేట్ పాఠశాలల బస్సులపై చర్యలు తీసుకోవాలి

**షాబాద్, జూన్ 16, ప్రభాతవార్త :**
షాబాద్ మండలంలోని పిట్‌నెస్ లేకుండా నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలల బస్సులపై ఆర్టీఏ అధికారులు చర్యలు తీసుకోవాల ని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ సాందిపని ఇంచార్జీ బర్ల శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం షాబాద్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం, స్వంత లాభం కోసం పిట్‌నెస్ లేని బస్సులు నడుపుతున్నార న్నారు. బస్సులో స్థాయికి మించి విద్యార్థులను పాఠశాల బస్సులో ఎక్కించుకుని వెళ్లుతున్నారని, కనీసం క్లీనర్ కూడా ఉండడం లేదన్నారు. అదేవిధంగా పాఠశాలలు అధిక ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్నారని తెలి పారు. పాఠశాలలో బుక్స్, నోట్‌బుక్స్, స్టేషనరీ సామాన్లు అమ్మవద్దన్నారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి ప్రవీణ్, నాయకులు నిఖిల్, మధు, కిరణ్, మల్లేష్, విజయ్, లోకేష్ తదితరులు ఉన్నారు.

### ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయుల దరఖాస్తు

**షాబాద్, జూన్ 16, ప్రభాతవార్త :**
షాబాద్ మండల పరిధిలోని బోనగిరిపల్లి స్టేజ్ వద్దగల ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్, సోషల్ సబ్జెక్టు లను బోధించుటకు పీజి, బీఈడీ అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 17తేదిలోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని కళా శాల ప్రిన్సిపాల్ శ్రీవాచ్చ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**-సర్పంచ్ ద్యావరి విజయమ్మ**



విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న సర్పంచ్, చైర్మెన్

**పెద్దేముల్, జూన్ 16, ప్రభాతవార్త:**
విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సర్పంచ్ ద్యావరి విజయమ్మ ఆకాంక్షించారు.శుక్రవారం పెద్దేము ల్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాస కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ద్యావరి విజ యమ్మ మాట్లాడుతూ ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాభోధనలు కొనసాగించాలని అన్నారు. ప్రభుత్వం అంది స్తున్న ప్రోత్సహకాలను తీసుకొని విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్య పుస్త కాలు,మంచి భోజనం తదితర సదుపాయాలు కల్పిస్తున్నారని అన్నారు. ఎస్ఎంసి చైర్మెన్ సి.రాములు మాట్లాడుతూ పాఠశా లలోని ప్రతి తరగతికి ప్రభుత్వం బెంచీలు, ఫ్యాన్లను అందజే యడం అభినందనీయమని అన్నారు. పాఠశాలలో తాగునీరు. మరుగుదొడ్ల ఏర్పాటుకు సర్పంచ్ కృషిచేయాలని విన్నవించా రు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సింహయ్య, ఉపాధ్యాయులు రవిందర్‌రెడ్డి, నర్సి రెడ్డి, రాధ, సంగీత, నఫీజ్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి లేని ఉత్సవాలు బహిష్కరణ

**-కౌన్సిలర్ సోమశేఖర్**

**తాండూరు టౌన్ జూన్16,ప్రభాతవార్త :**
అభివృద్ధి లేని ఉత్సవాలను బహిష్కరిస్తున్నట్లు కౌన్సిలర్ సోమ శేఖర్ పేర్కొన్నారు.శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ....అనేక పోరాటాలు,త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్నది. ఉద్య మ పార్టీ అని చెప్పుకున్న బిఆర్ఎస్‌కు గంపెడు ఆశలతో తెలం గాణ ప్రజలు పట్టం కట్టారు.కానీ తమది ఫక్తు రాజకీయ పార్టీ అంటూ తమ అసలు నైజాన్ని బయటపెడుతూ తెలంగాణ ఉద్యమ ద్రోహులను తన పంచాన చేర్చుకుని వారికి పదవులు కట్టబెట్టి ఉద్యమకారుల త్యాగాలను అవహేళన చేశారని దుయ్య బట్టారు.రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా అభివృద్ధి పేరుతో ఉత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు.ఎన్నో ఆశలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో అమరవీ రులకు,రైతుల కు,విద్యార్థులకు ఉద్యోగులకు ,యువతకు ఎంతో అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన తహసీల్దార్

**బొంరాస్‌పేట్,జూన్16,ప్రభాతవార్త ః**
బొంరాస్‌పేట్ మండల పరిధిలోని ఏర్పుమళ్ళ,నాందార్‌పూర్ తదితర గ్రామాల్లో పోలింగ్ బూత్‌లను శుక్రవారం తహసీల్దార్ షర్మిల పరిశీలించారు.శాసనసభ ఎన్నికల నేపథ్యంలో బొంరా స్‌పేట్ మండల వ్యాప్తంగా ఉన్న పోలింగ్ బూత్‌లను వారు పరిశీలించి అక్కడ అవసరమైన విద్యుత్,తాగునీరు వంటి తది తర సౌకర్యలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రవి,ఆర్ఐ రవీంద్రచారి,విఆర్ఏ భీములు తది తరులు పాల్గొన్నారు.



పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న ఎంఆర్ఓ షర్మిల.

# పట్టణ ప్రగతితో సమగ్రాభివృద్ధి

**- తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి**
**- అట్టహాసంగా పట్టణ ప్రగతి సంబరాలు**

**తాండూరు, జూన్ 16, ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పట్టణ ప్రగతితోనే సమగ్రాభివృద్ధి జరుగుతుం దని ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్స వాలలో భాగంగా శుక్రవారం తాండూరు మున్సిపల్ కార్యాలయంలో పట్టణ ప్రగతి సంబరాలను అట్టహాసంగా చేపట్టారు. మున్సిపల్ ఆద్వర్యంలో ఉదయం నుంచే రంగవల్లులు, ర్యాలీలు, మానవహారం, జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మె ల్యే రోహిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. నూతన మున్సిపల్ చట్టంతో టీపాస్, బీపాస్ వ్యవస్థ ద్వార రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలలో మౌళిక వసతులు, మెరుగైన పారిశుధ్యం, పచ్చదనం లక్ష్యంగా మొదలుపెట్టిన పట్టణ ప్రగతి కార్యక్రమం అద్భుతఫలితాలనిస్తుందని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు, ప్రణాళికాబద్ధ అభివృద్ధి, అభివృద్ధిలో ప్రజలను భాగ స్వాములను చేయడం ద్వార ప్రగతి సాధించడం జరుగుతుందని తెలిపారు. పట్టణ ప్రగతిలో వార్డుల అభివృద్ధి, మౌళిక సదుపాయాలు, ప్రకృతి వనాలు, వైకుంఠదా మాలు, క్రీడా ప్రాంగణాలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మిషన్ భగీరథ ద్వార ఇంటింటికి మంచి నీరు, బస్తీ దవాఖానలు, రహదారుల అభివృద్ధి, ఎల్ఈడి లైట్ల ఏర్పాటు తదితర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతందని తెలిపారు. తాండూరులో గత 40ఏళ్లుగా చేయలేని అభివృద్ధిని నాలుగు సంవత్సరాలలో చేపట్ట



పట్టణ ప్రగతి సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

డం జరిగిందని వివరించారు. అనంతరం ఉత్తమ అధికారులు, సిబ్బంది, ఆర్పీలు, మహిళా సంఘాలు, తెలంగాణ ఉద్యమ కారులు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధు లను సన్మానించి ఎమ్మెల్యే చేతుల మీదుగా అవార్డులను అందజేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొం డ స్వప్న, వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీపా, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కెసిఆర్ భోళాశంకర్‌లాంటి వాడు

**- ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**
**- షాద్‌నగర్ ప్రాంత అభివృద్ధిని చూసి గర్విస్తున్నాను : అడిషనల్ కలెక్టర్ ప్రతీక్‌జైన్**
**- మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా పట్టణ ప్రగతి దినోత్సవ వేడుకలు**
**- తెలంగాణ ఆకృతిలో ఆకట్టుకున్న విద్యార్థుల మానవహారం**

**షాద్‌నగర్, జూన్ 16, (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి విషయంలో... సంక్షేమ పథకాలు అమలు చేయడం లో.... అన్ని వర్గాలకు, కులాలకు సమానమైన న్యాయం చేయడంలో... మన ముఖ్యమంత్రి కేసీఆర్ భోళాశంకర్ లాంటి వారని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా నిర్విరామంగా పనిచేస్తున్న ఇలాంటి ముఖ్యమంత్రి మనకు ఉండటం చాలా అదృష్టకరమైన విషయమని స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ముఖ్య మంత్రి కేసీఆర్ పై ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం షాద్‌నగర్ మున్సిపల్‌పరిధిలో పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నటరాజన్ ఎంతో వైభవంగా నిర్వహిం చారు. పట్టణ శివారులోని స్టేడియం వద్ద ఉదయం 8 గంటలకు విద్యార్థులతో తెలంగాణ రాష్ట్ర ఆకృతిలో మానవహారం నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి షాద్‌నగర్ పట్టణ పురవీధుల వెంట మున్సిపాల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, రంగా రెడ్డిజిల్లా అదనపు కలెక్టర్ ప్రతీక్‌జైన్, రాష్ట్ర వ్యవసాయ కోఆపరేటివ్ ఛైర్మన్ రాజా వరప్రసాద్, జిల్లా జడ్పీ వైస్ ఛైర్మన్ ఈట గణేష్, ఇంఛార్జీ ఆర్డీఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనర్, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో స్వాతంత్ర్య అమరవీరుల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘననివాళులర్పించి త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం కార్యా లయం ముందు ఏర్పాటు చేసిన సభ ప్రాంగణంలో గత 9 సంవత్సరాలుగా తెలం గాణ రాష్ట్రంలో జరిగిన పట్టణ ప్రగతికి సంబంధించిన ప్రోమో, షాద్‌నగర్ పట్టణ ప్రగతికి సంబంధించిన ప్రోమోను భారీ స్క్రిన్ ద్వార ప్రజలకు చూపించారు. ఈ సందర్భంగ స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు ఆంధ్ర వాళ్ల పాలనలో రాష్ట్రం ఆగమైపోయిందని, ఆ బాధలు భరించలేకనే 2001లో మన ముఖ్యమంత్రి కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించి తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపించారని ఆయన గుర్తు చేశారు. ఎన్నో పోరా టాలు ఎన్నో బలిధానాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణను గతంలో చాలా మంది నాయకులు చులకనగా చూశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంత రం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత మన ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గడిచిన 9 ఏళ్లలో ఎంతో అభివృద్ధి సాధించిందని ఆయన అన్నారు. పాలించడం రాదు అన్న నాయకులే నేడు మన పాలనను చూసి ఆశ్చర్యపోతున్నారని ఆయన అన్నారు. నేడు రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ ఇతర రాష్ట్రాలకు ఆద ర్శంగా నిలుస్తుందని అన్నారు. ముఖ్యంగా పట్టణాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆ ర్, మంత్రి కేటీఆర్ చేస్తున్న సేవలు వేళకట్టాలేనివని అన్నారు. షాద్‌నగర్ పట్టణం గత 9 ఏళ్లలో ఎంతో అభివృద్ధి సాధించిందని, అంతర్గత రహదారులు, ప్రధాన



పారశుధ్య సిబ్బందిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్, తదితరులు

రహదారులు, వీధిలైట్లు, నిరంతర విద్యుత్, ఇంటింటికి నల్లా, అహ్లాదకరమైన పా ర్కులు వంటి ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే 100 కోట్లకుపైగా పనులు జరిగాయని, ప్రజల ఆశీస్సులు ఉంటే మరింత అభివృద్ధి జరిపించి చూపిస్తామని ఆయన అన్నారు.

**షాద్‌నగర్ ప్రాంత అభివృద్ధి చూసి గర్విస్తున్నాను : అడిషనల్ కలెక్టర్ ప్రతీక్ జైన్**
తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో అన్ని పట్టణాలు, పల్లెలు అభివృద్ధిపథంలో దూసుకు పోతున్నాయని అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ముఖ్యంగా తాను రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటగా షాద్‌నగర్ పట్టణ ప్రగతి కార్యక్రమానికే వచ్చానని అప్పటికీ ఇప్పటికీ షాద్‌నగర్ ఎంతో అభివృ ద్ధి సాధించిందని ఆయన కొనియాడారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లాలో ఒక్క షాద్ నగర్ నియోజకవర్గం తప్ప అన్ని నియోజకవర్గాలోంచి మేజర్ సమస్యలపై ఎప్పుడు తమకు ఫిర్యాదులు అందుతాయని, ఒక్క షాద్‌నగర్ నుంచే సమస్య విషయంలో తక్కువ ఫిర్యాదులు వస్తాయని ఆయన అభినందించారు. ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో షాద్‌నగరన నియోకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందు తుందని, ముఖ్యంగా కొత్తూరు నుంచి షాద్‌నగర్ వరకు చేపట్టిన ప్రధాన రహదారి పనులు చాలా బాగున్నాయని ఆయన అన్నారు. పట్టణ ప్రగతిలో భాగంగా అధి కారులు, ప్రజాప్రతినిధులు చేస్తున్న అభివృద్ధిని చూసి అదనపు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, అదనపు కలెక్టర్ ప్రతీక్‌జై న్ మున్సిపాల్ సిబ్బందిని, కౌన్సిలర్లను, పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, డీప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ రాజ్యలక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పాతూరి వెంకట్రావ్, గ్రంథాలయ ఛైర్మన్ లక్ష్మి నర్సింహ్మా, మున్సిపల్ మాజీ ఛైర్మన్ విశ్వం, కౌన్సిలర్లు వెంకట్‌రాంరెడ్డి, చింటూ, సర్వర్‌పాష, ఈశ్వర్‌రాజు, శ్రీనివాస్, విశాల, మాధురి, చెట్ల పావని, సీనియర్ నాయకులు శేఖర్, నర్సింహ్మా, శంకర్, యుగేందర్, విశ్రాంత ఉద్యోగి గంగిరెడ్డి, మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూనిక్ టెజెబులిటీ ఐడి కార్డు ఆలోచనను విరమించుకోవాలి

**షాబాద్, జూన్ 16, ప్రభాతవార్త :**
దేశవ్యాప్తంగా వికలాంగుల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 17 రకాల సంక్షేమ పథకాలకు యూనిక్ టిజెబులిటీ ఐడి కార్డు తప్పనిసరి చేయాలనే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యు లు ఆశన్నగారి భుజంగరెడ్డి, రాజు, రాజశేఖర్‌రెడ్డిలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేయాలంటే 2023-24 ఆర్థిక సంవత్సరం నుండి యుడిఐడి, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన వైక్యం ధృవీకరణ పత్రంతో పాటు కేం ద్రం జారీ చేసిన ప్రత్యేక వికలాంగ గుర్తింపు సంఖ్య లేదా ఎన్‌రోల్‌మెంట్ నెంబర్‌ను తప్ప నిసరి చేయడానికి ప్రభుత్వం సిద్ధమవుతుందని కేంద్ర ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండి స్తున్నామన్నారు. 17రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతను తీసుకు వస్తున్నమనే పేరుతో యూడిఐడి కార్డులు తప్పనిసరి చేయడం సరైంది కాదని, నేషనల్ ట్రస్ట్, రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, అన్ని నేషనల్ ఇన్‌స్టిట్యూట్‌ల ద్వారా అం దుతున్న సేవలను యూడిఐడి అనివార్యమని ప్రకటించడం అంటే వికలాంగులకు పతకాల ను అందకుండా చేయడమే తప్ప మరొకటి కాదన్నారు. వైకల్యం యొక్క రకం, వైకల్యం శాతం ఆధారంగా దేశవ్యాప్తంగా చెల్లుబాటు అయ్యే విధంగా యూడీఐడీ కార్డులు జారీ చేయాలని, 2016లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, 17 పథకాల జాబితాలో వైకల్యా లున్న విద్యార్థుల కోసం ప్రీ-, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ వంటి వివిధ స్కాలర్‌షిప్, ఉపక రణాల కొనుగోలు, ఉపకరణాలు అమర్చడం కోసం వికలాంగులకు సహాయం, జాతీయ సంస్థల్లో చికిత్స, నేషనల్ ట్రస్ట్ కింద డే కేర్, హెల్త్ ఇన్సూరెన్స్ స్కీం వంటివి పొందే దుకు యూడీఐడీ కార్డు తప్పనిసరి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, దీన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తుందన్నారు. వైక్యం ధృవీకరణ పత్రాలు లేకుండా యూ డీఐడీ కార్డులు మంజూరు చేయడం ఆచరణ సాధ్యం కాదనే విషయమని ప్రభుత్వం గుర్తించాలన్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైకల్యం ధృవీకరణ పత్రాలతో పాటు యూడీఐడీ కార్డులు పంపిణీ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎన్‌పీ ఆర్‌డీ కోరుతుందన్నారు.

## కేశవరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ

**-ఎంపిటిసి గోనె హన్మంతరెడ్డి**



కేశవరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు,గ్రామ ఎంపిటిసి గోనె హన్మంతరెడ్డి, పాల్గొన్న నాయకులు, తదితరులు

**శామీర్‌పేట, జూన్ 16, ప్రభాతవార్త**
కేశవరం గ్రామంలోని ఆరోగ్యకేంద్రం నుంచి గ్రంథాలయం వరకు ఎంపిటిసి నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఎంసిపల్లి మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు,గ్రామ ఎంపిటిసి సభ్యులు గోనె హన్మంతరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. సుమారు లక్షాయాబై వేల రూపాయలతో ఎంపి టిసి నిధుల ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఎంపిటిసి హన్మంతరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రైస్‌మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొవ్వూరి విశ్వేశ్, మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలు యాదవ్, వార్డు మెంబర్ వెంకటేశ్‌యాదవ్, బిల్‌కలెక్టర్ మధుసూదన్‌రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి టి.రాములుగౌడ్, నాయకులు సంజీవరెడ్డి, బి.మల్లేశ్, ఐలయ్య, శేఖర్‌యాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్ చందు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

**వికారాబాద్,జూన్ 16, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం నిర్వహించనున్న గిరిజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 105 గిరిజన గ్రామ పంచాయతీలలో వారి సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు తెలియజేయాలన్నా రు. శుక్రవారం పలు శాఖల అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహిం చి మాట్లాడారు. గిరిజన దినోత్సవాన్ని తండాలలో జరిగిన అభివృద్ధిపై గ్రామ సభలు నిర్వహించి చర్చించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు విద్య ఉపాధిపై కల్పించిన 10 శాతం రిజర్వేషన్, ప్రతి సంవత్సరం సేవా లాల్ జయంతిని, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి సమ్మక్క, సారక్కల జాతరలను ఘనంగా నిర్వహించే విషయాలు తెలియప రచాలన్నారు. జిల్లాలో 58 గిరిజన గ్రామ పంచాయతీలకు కొత్తగా జీపి బిల్డింగ్స్ లకు, 38 కొత్తగా రోడ్లు మంజూరు చేయడం జరిగిందని వీటిని శంకుస్థాపనలు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. తాండూర్ పరిగి మున్సిపాలిటీలలో గిరిజన భవనాలకు శంకుస్థాపనలు చేయ న్నట్టు తెలిపా రు. అన్ని గిరిజన గ్రామాలలో వారి సాంప్రదాయ ప్రకారంగా ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. అన్ని కార్యక్రమాలలో మండల స్థాయి అధికా రులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. రంగోలి, ర్యాలీ, నిర్వహిం చాలని, ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారుల ను ఆదేశించారు. ఈనెల 18న మంచి నీళ్ల పండుగను అన్ని మున్సిపాలి టీలో మండలాలలో కార్యక్రమాలు నిర్వహించి, ప్రతి మండలం నుండి విద్యార్థులు, పాత్రికేయు లు, ప్రజా ప్రతినిధులను వాటర్ ట్రీట్మెంట్ ప్లాట్ల వద్దకు తీసుకురావాలని అన్నారు. ఉదయం 10.30 గంటలకు చేరకొనేల వాహనాలలో తరలించాల ని సూచించారు. మహిళలను పెద్ద సంఖ్యలో భాగస్వాములు చేయాలని అన్నారు. ఈనెల 19న తెలంగాణ హరితహారం లో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వి సిద్ధంగా ఉంచాలన్నారు. అన్ని గ్రామా లు, మండలాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని అన్నారు. మున్సిపా లిటీల పరిధిలో కనీసం రెండు వేల మొక్క లు నాటేందుకు చర్యలు చేపట్టాలి అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో మొక్క లు నాటాలని సూచించారు. ఈనెల 20న తెలంగాణ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఉదయం పతాక ఆవిష్కరణ గావించాలని తెలిపారు. మన ఊరు- మన బడి క్రింద ఎనులు పూర్తయిన 23 పాఠశా లలను ప్రారంభించుకోవాలని అన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించాలని ఆదేశించా రు. ఈనెల 21న దేవాలయాలు, మసీదులు చర్చిలను అందంగా అలంకరిం చాలని, అన్ని దేవాలయాలలో పూజా కార్యక్రమాలు, మసీదులు చర్చిలలో ప్రార్థనలు నిర్వహింప చేయాలని తెలిపారు. దశాబ్ది ఉత్సవాలలో చివరి రోజైనా 22న వికారాబాద్ పట్టణంలో నిర్మిస్తున్న అమరవీరుల స్థూపాన్ని ప్రారంభించుకుంటున్నామని పేర్కొ న్నారు. విద్యాలయాలలో ఉదయం 11 గంటలకు సమావేశాలు నిర్వహించి అమరవీరులకు రెండు నిమిషాలు మౌనంతో పాటు శ్రద్ధాంజలి ఘటించి తీర్మానాలు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, నియోజక వర్గ స్పెషల్ ఆఫీసర్లు, మండల సాయి స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, గ్రామ కార్యదర్శులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## బిటి రోడ్డు నిర్మాణం చేట్టాలి : బిజెపి



సమావేశంలో మాట్లాడుతున్న ఆచారి

**తలకొండపల్లి జూన్16,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల కేంద్రంలోని బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని బిజెపి పార్టీ అధ్యక్షుడు రవిగౌడ్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు ఆచారి హాజరై య్యారు.వెంకటపూర్ గేట్ నుంచి పడకల్ గ్రామం వరకు పాదయాత్ర నిర్వ హించారు.దేవుని పడకల్ గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్ష చేస్తున్న వారికి నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇది మాటాల ప్రభుత్వం కాని చేతల ప్రభుత్వ కాదని ప్రధాన మంత్రి సడక్,యోజన పథకం కింద సంవత్సరాల క్రితం వేసిన రోడ్డుకు ఇప్పటివరకు తట్టడు మట్టి వేయలేదని ఆయన ఆరోపించారు.ప్రభుత్వం దృష్టికి ఎన్ని సార్లు తీసుకువచ్చినా మతి లేకుండా పోయిందని ఆయన అన్నా రు.ఎన్నికల హామీ రైతుల రుణాలు మాఫీ చేస్తామని ఓట్లు వేయించుకున్నా రు.ఓన్లీ 35 వేలకు వరకు మాత్రమే మాఫీ చేసి మిగతా రైతులకు మొండి చెయ్యి చూపారని అన్నారు.గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.వెంకటాపూర్ తండా క్రాస్ రోడ్డు నుంచి పడకల్ వరకు బిటి రోడ్డు పనులు వెంటనే మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు.నిధులు మంజూ రైన పనులు ఎంతుకు చేస్త లేరని నిలదీశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కండే హరిప్రసాద్,సర్పంచ్ కుమార్,ఎంపిటిసి హేమారాజు,ఉప సర్పంచ్ అనిల్,పాండు ,నాయకులు వీరయ్య,పాండు,ప్రసాద్,శేఖర్ రెడ్డి,శ్రీశై లం బండి,యాదయ్య,శాంతమ్మ,కృష్ణ వేణి ,బాల్‌రాజ్,శ్రీశైలం,మన్య నాయ క్,పర్వతాలు శ్రీకాంత్,కృష్ణ గౌడ్,మరియు వెంకటాపూర్ ,పెదూరు తండా దేవుని పడకల్,పడకల్ గ్రామ నాయకులు,ప్రజలు మరియు జిల్లా రాష్ట్ర మం డల నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రత కారణంగా ప్రభుత్వం వారం రోజులు ఒంటిపూట బడులను నిర్వహించాలి

**-యుటీఎఫ్ ప్రధానకార్యదర్శి గౌరారం గోపాల్**




సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు.

**బొంరాస్‌పేట్,జూన్16,ప్రభాతవార్త ః**
ఎండల తీవ్రత తగ్గకపోవడంతో ప్రభుత్వం వారం రోజులపాటు ఒంటిపూట బడులను నిర్వహించాలని టీఎస్‌యుటీఎఫ్ మండల ప్రధానకార్యదర్శి గౌరా రం గోపాల్ అన్నారు.బాపల్లితాండ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎండల తీవ్రతను చిన్నారులు తట్టుకోలేరని పిల్లల తల్లి దండ్రులు భయపడుతూ పాఠశాలలకు పంపుతున్నారని అన్నారు.ఎండల తీవ్రత తగ్గనందున ప్రభుత్వం మరో వారం రోజుల ఈ నెల 30వ తేది వరకు పాఠశాలలకు మధ్యాహ్నం పూట సెలవులు ప్రకటించాలని అయన కోరారు. ఎండల కారణంగా ఉపాధ్యాయులు,విద్యార్థులు వడదెబ్బకు గురికావడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేష్,అంగన్‌వాడి టీచర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బాబా అల్తాఫ్ ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



ప్రత్యేక పూజాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే.

**బొంరాస్‌పేట్,జూన్16,ప్రభాతవార్త ః**
బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని జంహే షెహెడ్ బాబా అల్తాఫ్ ఉర్సు ఉత్సవాలలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ ఉత్సవాలలో బాబా అల్తాఫ్ ఉర్సులో ప్రత్యేక పూజాలు నిర్వహించారు.

**-నేడు గిరిజన దినోత్సవంలో భాగంగా మండలంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పర్యటన ః**
తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలలో భాగంగా శనివారం గిరిజన దినోత్స వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మె ల్యే పట్నం నరేందర్‌రెడ్డి మండలంలో పర్యటించడం జరుగుతుందని పార్టీ నాయకులు తెలిపారు.ఉదయం 9గంటలకు బాపన్‌చేరువు తండాలో 20 లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనం శంకుస్థాపన,16లక్షలతో సీసీ రోడ్ల ప్రారంభోత్సవం,బుర్రితాండలో 10గంటల 30ని,,లకు పంచా యతీ భవనం,16లక్షలతో సీసీ రోడ్ల ప్రారంభోత్సవం,11గంటల 30ని,,లకు మెడిచేట్టు తండాలో 20లక్షల జీపి భవనం,పల్లెప్రకృతి వనం ప్రారంభోత్స వం కార్యక్రమాలలో పాల్గోంటారని తెలిపారు.ఈ కార్యమ్రాలకు డైరెక్టర్లు,చై ర్మన్లు,ప్రజాప్రతినిధులు,అధికారులు,సర్పంచ్‌లు,ఎంపిటీసిలు,పార్టీ నాయకు లు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాదగిరి,ఎంపిటీసి శ్రావణ్‌గౌడ్,యూత్ అధ్యక్షులు నరేష్‌గౌడ్,మహేందర్,బిసి సెల్ అధ్యక్షులు రవిగౌడ్,కోఆప్షన్ మెంబర్ ఖాజా,శేఖర్‌గౌడ్,ఉపసర్పంచ్,మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు చేయూతనందించిన కౌన్సిలర్ శ్రీనివాస్

**కొత్తూర్, జూన్ 16, ప్రభాతవార్త :**
కొత్తూర్ మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ దివ్యాంగులకు అప్పన్న హస్త అందించారు. కొత్తూర్ మున్సిపాలిటీ, మండలంలోని 300 మంది దివ్యాంగులకు రాయితీతో వచ్చే ఆర్టీసీ బస్ పాసులను ఇప్పించారు. అందుకోసం తన సొంతంగా రూ.15వేలు ఖర్చు చేసి పాసులను ఇప్పించా రు. ఆర్టీసీ ఉద్యోగి వెంకటేష్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగిన కార్యక్ర మంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ చేతుల మీదుగా బస్‌పా సులను అందజేశారు. దివ్యాంగులకు చేయూతనందించిన కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్‌ని పలువురు అభినందించారు. బస్సు పాస్ అందుకున్న దివ్యాంగు లు కౌన్సిలర్ శ్రీనివాస్‌కి మున్సిపల్ కార్మికులకు ప్రత్యేక ధన్యవా దాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ రాములు, ఎంఈవో కృష్ణారెడ్డి, కమిషనర్ వీరేందర్, వైస్ చైర్మెన్ డోలి రవీందర్, కౌన్సిలర్స్ చంద్రకళ రాజేందర్‌గౌడ్, కమ్మరి జయ్యజనార్దన్‌చారి, బ్యాగరి ప్రసన్నలత యాదయ్య తదితరులు ఉన్నారు.



సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు